# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 06, జనవరి 2026 | 16 పేజీలు




2వ పేజీలో...

ఆర్ఓబి నిర్మాణానికి కేంద్రం

## గ్రీన్ సిగ్నల్

**ఆర్ఓబి అలైన్మెంట్,స్థలాన్ని పరిశీలించిన ఎంపీ వంశీకృష్ణ**

**ఓదెల, ప్రభాతవార్త:**
ఓదెల మండల కేంద్రంలోని రైల్వే గేటు మీద ఆర్ఓబీ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు ఎంత వరకు వచ్చాయనే దానిపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైల్వే అధికారులతో సమావేశమై

# తనిఖీల కోసం.. ప్రత్యేక ఆడిట్ బృందం!

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** నగరంలో కార్పొరేషన్ రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక అడిట్ బృందం మంగళవారం తనిఖీలు నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.కరీంనగర్ మున్సిపల్ రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిపై వరుస కథనాలు వార్త వెలువరిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక అడిట్ బృందం అధికారులు వసూలు చేస్తున్న ఇంటి పన్నుల్లో వ్యత్యాసాలు ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం... ముఖ్యంగా కార్పొరేషన్ రెవెన్యూ విభాగంలో ఉన్న ఇద్దరు అధికారులు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో అధిక సంఖ్యలో పన్ను వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




వార్తలో ప్రచురితమైన కథనం..

## నిజాలు నిగ్గు తేల్చేనా....?



అదే విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేకంగా అడిట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది...ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్ ను వివరణ కోరేందుకు వార్త ఫోన్ లో సంప్రదిస్తే తమకు సమాచారం లేదని తెలపడం గమనార్హం...ప్రత్యేక అడిట్ బృందం తనిఖీలు నిర్వహించే సమయంలో సీడిఎంఎ అధికారిక వెబ్ సైట్ ను పరిగణలోకి తీసుకొని, అధికారులు చేసిన అవకతవకలు వెలికి తీయగలిగితే....కార్పొరేషన్‌నీల మేఘ శ్యాముని ఆశీస్సులతో ఆ లక్ష్మీ ్మ దేవి విజయవంతంగా ఖజానాకు వచ్చి చేరే మంచి రోజులు వస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు...ఏది ఏమైనా ప్రత్యేక తనిఖీ బృందం రంగంలోకి దిగి అధికారుల అక్రమాలు,అవినీతిపై విచారణ నిష్పక్షపాతంగా జరిపి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి...



2 లో..

**కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త:** పండగ వచ్చినా,ఆదివారం వచ్చినా,చుట్టాలు ఇంటికి వచ్చినా పేద,మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా చికెన్ కర్రి మీదనే ఆధారపడతారు. ఆదివారం వచ్చిందంటే చాలు అధిక శాతం ఇండ్లల్లో చికెన్ కూర ఉండవలసిందే.అయితే ప్రస్తుతం నిత్యం సంవత్సరం చికెన్ ప్రియులకు షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు..

# కొండెక్కిన కోడి

**కేజీ రూ.300 దాటనున్న చికెన్ ధర**

**కోడితో పాటు గుడ్డు ధర పైపైకి**

**ఎన్నికల విందులతో కోళ్ల కొరత**

**రూ.300 దాటనున్న చికెన్ ధర:**
ఈ ఏడాది ప్రారంభంలోని కోడి మాంసం ధర కొండెక్కింది. గతంలో బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో కోళ్ల ధరలు భారీగా తగ్గగా, ప్రభుత్వ సహకారంతో కోళ్లపారాల యాజమాన్యాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి కొనుగోళ్లను పెంచారు. గత కొన్ని నెలలుగా 200 నుంచి 250 రూపాయల మధ్య ఉన్న ఒక కిలో చికెన్ ధర



2 లో..

# కొండగట్టు గిరి ప్రదక్షిణ దారి అభివృద్ధికి అడుగులు

**దారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ప్రాజెక్టు అనుమతులకు అంచనాలు తయారు**

**ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం: కలెక్టర్**

**మల్యాల/ప్రభాతవార్త**
ప్రతి పౌర్ణమి రోజు జరిగే కొండగట్టుశ్రీ ఆంజనేయస్వామి భక్తుల గిరి ప్రదర్శన దారి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి, ఈ మేరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణకు సమగ్ర అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించడానికి గాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు, పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చిన సందర్భంలో పలువురు

## కొండెక్కిన కోడి?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కేజీ కోడి మాంసం ధర రూ.300 గా ఉండగా, లైవ్ కోడి మాంసం కేజీ ధర రూ. 170 గా పలుకుతోంది. సంక్రాంతి పండుగ ముందుగానే కిలో చికెన్ ధర 300 రూపాయలు దాటనున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం.

**కోడితో పాటు గుడ్డు కూడా:**

కోడి మాంసమే కాదు అటు కోడి గుడ్ల ధర కూడా వినియోగదారులకు షాక్ ఇస్తోంది. రూపాయలు 5.50 నుండి 6 మధ్యలో ఉన్న కోడిగుడ్డు ధరప్రస్తుతం మార్కెట్‌లో రూ.8 గా పలుకుతోంది. పెరిగిన కోడి మాంసం, గుడ్ల ధరలు చూసి రేట్లు ఇంతలా పెరిగితే తినేదెలా అని వినియోగదారులు వాపోతున్నారు.

**చికెన్ సెంటర్ ల జోరు:**

డిసెంబర్ 2025 చివరి వారం నుంచి ఈ ఏడాది జనవరి మొదటి వారం మధ్య చికెన్ ధర ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం మర్కెట్‌లో కేజీ చికెన్ రూ. 300 కు చేరింది. అయితే చికెన్ ధర భారీగా పెరగడానికి రాబోయే సంక్రాంతి పండుగతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పంచాయతీ ఎన్నికలు కూడా దీనికి కారణం అయి ఉంటుందని వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

**ఎన్నికల విందులతో కోళ్ల కొరత:**

తెలంగాణ పల్లెల్లో దావత్‌ల జోరు కొనసాగడంతో చికెన్‌ను భారీ మొత్తంలో ఆరగించినట్లు సమాచారం.మరో వైపు తెలంగాణ జిల్లాలోని పలు గ్రామాల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఇంటింటికి కిలో చికెను ఎన్నికల తాయిలంగా పంచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికెన్ వినియోగం భారీగా పెరగడంతో పౌల్ట్రీ ఫామ్ లో కోళ్ల నిలువలు తగ్గిపోయాయి. కోళ్ల ఫామ్ లలో కోళ్ల కొరత ఏర్పడింది. మరో కొద్ది రోజుల్లో రూ.400 వరకు ధరలు పెరుగుతాయని చికెన్ షాప్ యజమానులు,పౌల్ట్రీ మేనేజ్మెంట్ చర్చించుకుంటున్నారు.

## కొండగట్టు గిరి ప్రదక్షిణ దారి అభివృద్ధికి అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

గిరి ప్రదక్షణ దారి అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ తో పాటు ఎమ్మెల్యే సత్యం కోరిన మేరకు రెవెన్యూ, ఆర్ అండ్ బి ,ఫారెస్ట్, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ అధికారులు, స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలన జరిపారు, ఈ సందర్భంగా గిరి ప్రదక్షిణ వెళ్లే దారి సర్వే చేసి అట్టి సర్వే నెంబర్లు, వాటి ఏరియా పరిధి పై అధికారులతో చర్చించారు, గిరి ప్రదక్షణకు మొత్తం ఆరు కిలోమీటర్ల దూరం ఉండగా, అందులో సగం ఘాట్ రోడ్డు పరిధి లోకి వస్తుంది, మిగిలిన ప్రాంతం రాళ్లూరు రప్పల మట్టితో ఉండగా, దారి వెడల్పు తో పాటు ఈ దారి వెంట భక్తులకు సౌకర్యం గా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చర్చించారు, అంతేకాకుండా దారి వెంట ఉన్న ఆయా శాఖల భూములపై పూర్తి నివేదిక తయారు చేసే ప్రభుత్వానికి అందజేయనున్నారు, కాగా గిరి ప్రదక్షిణ దారి వెడల్పు తో పాటు దారి వెంట భక్తులకు సౌకర్యంగా, తాగునీరు, ఫుట్ పాత్, విశ్రాంతి గది,పార్కింగ్ , లైటింగ్, తదితర సౌకర్యాల ఏర్పాటు సాధ్యాసాధ్యులపై పరిశీల జరిపారు, వీటన్నిటి ప్రణాళిక, అంచనాలు, వ్యయాలను రూపొందించి ప్రభుత్వంకు నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు, కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, ఆర్డీవో మధుసూదన్,జిల్లా అటవీశాఖాధికారి రవికుమార్, ఆలయ ఈఓ.శ్రీకాంత్ రావు అధికారులు పాల్గొన్నారు,

## ఆర్ఓబి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థల పరిశీలన, ఆర్ఓబీ అలైన్మెంటు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ను ఓదెల ఆర్ఓబీ గురించి తెలపడంతోదానికి వారు అనుకూలంగా స్పందించారు, రైల్వే తరుపున రీసెర్చ్ కోసం పంపడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.అలాగే ఎంపీగా తనను కూడా ఆన్గ్రౌండ్ ఇన్స్పెక్షన్లో కూడా పాల్గొనవచ్చన్నారు దాంట్లో బాగంగా సోమవారం రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అదే విధంగా అధికారులు తయారు చేసిన ఆర్ఓబీ అలైన్మెంటును పరిశీలించామని ఆర్ఓబీ నిర్మాణం వల్ల సామన్య ప్రజలకు నష్టం లేకుండా, రీహాబిటేషన్ తక్కువ ఉండేలా అలైన్మెంటు తయారయ్యేలా చూడాలన్నారు ప్రజల ఇబ్బందులు తీర్చేలా ఆర్ఓబీని తొందరగా పూర్తి చేయలాన్నారు ఇప్పటికే ఎల్సీ 39 కునారం ఆర్ఓబీ, ఎల్సీ 49 కుందనపల్లి, ఎల్సీ 48 చీకురాయి ఎస్టిమేషన్ తయారు అవుతున్నాయని అలాగే గౌరెడ్డిపేట వద్ద వంద శాతం ఫండింగ్ శాంక్షన్ అయింది అలాగే ఎల్సీ 46 పెద్దంపేట, ఎల్సీ 52 లు ఎస్టిమేషన్ జరుగుతంది. ఎల్సీ 44 అందుగులపల్లి ఎస్టిమేషన్ అవుతుందని ఎంపీ పేర్కొన్నారు పరిశీలించిన ఎంపీ రైల్వే అధికారులు ప్రసాద్, సుశాంత్లకు ఆర్ఓబీ నిర్మాణం తొందరగా జరిగేలా చూడాలని సూచించారు ఓదెలలో పలు సమస్యలపై ఓదెల డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఎంపీ వంశీకృష్ణ కు కలవేణి శ్రీనివాస్ తో పాటు ఇతరులు వినతి పత్రం అందజేసి విశాఖ ట్రస్ట్ ద్వారా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం దగ్గర భక్తుల కోసం గెస్ట్ హౌస్ అలాగే ఓపెన్ షెడ్లు డీఎడ్ సిక్స్ కల్వర్టు దగ్గర ప్రయాణికుల కోసం బస్సు సెంటర్ నిర్మించాలని అలాగే సబ్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని అలాగే నాందేడ్ తిరుపతి ప్రత్యేక రైలు ఓదెల్లో ఆపాలని అలాగే ఓదెల రైల్వే స్టేషన్లో సౌకర్యాలు లేవని వాటిని పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు ఓదెలలో తిరుపతి ఎక్స్ప్రెస్ తోపాటు ఇతర ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింకు కృషి చేస్తానని అలాగే ఓదెల రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు అల్లం సతీష్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ గడిగొప్పుల సంతోష్ రేగుల సదానందం తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ పథకాలు అందాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి ృ, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏపీఓపవర్ వేణు, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, డి టి ఆర్ ఓ ఎఫ్ ర్ లక్ష్మీ ృనారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్, వివిధ విభాగాలకు చెందిన విజయలక్ష్మి ృ, భార్గవి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు కేటీఆర్ ఖమ్మం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### 1000 బైక్ ర్యాలీతో కేటీఆర్‌కు స్వాగతం - పువ్వాడ ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త :

మాజీ మంత్రి, కార్మిక పక్షపాతి, పువ్వాడ అజయ్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం 7వ తేదీన ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఘన స్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారుఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కేటీఆర్ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎస్ఎన్ఆర్ - బీజీఎన్ఆర్ ఎలివేటెడ్ రోడ్డుపైకి చేరుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా సుమారు 1000 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకాలని నిర్ణయించినట్లు మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించి వివరాలను సోమవారం ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ గారు వివరించారు. ఈ సమావేశంలో బీఆర్టీయూ ఖమ్మం జిల్లా నాయకులు ఎండి వై పాషా, సత్తార్ పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం విజయవంతానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

### ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి!

### కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం పర్యటనకు ముందే ఝలక్..

### సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### మున్సిపల్ కార్పొరేషన్‌లో మారుతున్న రాజకీయ సమీకరణలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. సోమవారం సాయంత్రం 7:30 గంటలకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వీరు అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.ఈ మేరకు ఇప్పటికే సంబంధిత కార్పొరేటర్లు హైదరాబాద్‌కు చేరుకున్నారు. పార్టీ మారుతున్న వారిలో 12వ డివిజన్‌కు చెందిన చిరుమామిళ్ల లక్ష్మి ృ, 17వ డివిజన్ దోర్నల రాధ, 25వ డివిజన్ గోళ్ళ చంద్రకళ, 40వ డివిజన్ దాడి అమృత, 55వ డివిజన్ మోతారపు శ్రావణి ఉన్నారు.కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఖమ్మం నగర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండగా, బీఆర్ఎస్‌లో అసంతృప్తి పెరుగుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# నూతన గ్రామపంచాయతీలో యువ సర్పంచ్ అభివృద్ధి పనులు

గ్రామ అభివృద్ధి లక్ష్యం ఐక్యంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

గ్రామ సర్పంచ్ పుదురి శ్రీలత రాజకుమార్



**బీర్ పూర్ ప్రభాత వార్త**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ ఇంద్రనగర్ గ్రామపంచాయతీ. ఇంద్ర నగర్ గ్రామపంచాయతీలో మొదటిసారి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించగా యువ సర్పంచ్ పూదూరి శ్రీలత రాజ్ కుమార్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. కానీ నూతన గ్రామపంచాయతీలో చాలా సవాళ్లు స్వాగతం సమస్యలు ఎదురవుతున్న వాటిని ఎదుర్కొంటూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు ఇంద్రనగర్ యువ సర్పంచ్ శ్రీలత. గ్రామంలో పాఠశాలలో పిల్లలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగానే వారి సౌకర్యార్థం ప్యూరిఫైయర్ వాటర్ సౌకర్యాన్ని వెను వెంటనే ఏర్పాటు చేపించి గ్రామ ప్రజల మన్ననలు పొందరు. చిన్న గ్రామ పంచాయతీలో ఏ సమస్య రాకూడదని డ్రైనేజీ సమస్య ఉన్న ప్రతి చోట పరిశీలించి వీధి వీధికి డ్రైనేజీల పారిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో చిన్న పిల్లలు క్రీడాకారుల సౌకర్యార్థం ఆర్మీ ఇతర ఉద్యోగాలకు సిద్ధం అయ్యేందుకు యువత కోసం కసరత్తులు చేసుకోవడానికి అనుకూలంగా ఉండటానికి దాదాపు ఒక ఎకరం జాగను క్రీడ మైదానంగా కేటాయించినట్టు యువ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా యువ సర్పంచ్ శ్రీలత రాజకుమార్ మాట్లాడుతూ తమది నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ అని తమకు చాలా సమస్యలు ఉన్నాయని నిధుల లోటు ఉన్నప్పటికీ తనను నమ్మి ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా అభివృద్ధి పనులను చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తమ ధ్యేయమని తెలిపారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించుకుంటూ పార్టీలకతీతంగా అందరం ఏకమై సమస్యలను పరిష్కరించుకుంటూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకుందామని తమ గ్రామ ప్రజలకు సాదర స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని గ్రామ అభివృద్ధి కోసం అందరం ఏకమై ముందుకు వెళ్దామని మండలంలో జిల్లాలో తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు కృషి చేద్దామని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన వెనువెంటనే గ్రామ అభివృద్ధి గురించి ఆలోచిస్తూ పిల్లల కోసం యువత కోసం ప్రజల కోసం గ్రామ అభివృద్ధి కోసం ఆలోచిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చేపడుతున్న గ్రామ సర్పంచ్ సభ్యులను గ్రామ ప్రజలు యువకులు అభినందనలతో ముంచేత్తరు.

# నేరాలు-దారుణాలు

## రాత్రిల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం సీజ్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మహేంద్ర బొలెరా వాహనాన్ని ఎస్సై చంద్రకుమార్ రాత్రి పట్టుకున్నారు. ఆదివారం రాత్రి ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కదంబపూర్ మానేరు నుంచి కరీంనగర్‌కి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహేంద్ర బొలెరో వాహనాన్ని గర్రెపల్లి గ్రామంలో పట్టు కున్నారు. వాహన యజమాని సయ్యద్ వలి, డ్రైవర్ షేక్ బషీర్ ఇద్దరిపై కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక తరలించినట్టయితే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

## అబ్బిడిపల్లిలో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామంలో మలవేణి సదయ్య రైతు పొలంలో వ్యవస్నాయ పనిచేస్తుండగా ఎద్దుకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ సంఘటన స్థలాని పరిశీలించి కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబన్ని పరామర్శించారు ఎమ్మెల్యే విజయరమణా రావు తక్షణ సహాయం కింద 5,000/ వేల రూపాయల ఆర్థిక సహాయం మలవేణి సదయ్య కు మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ద్వారా అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేల ఎమ్మెల్యే తో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల బాగోగుల కోసం అందరూ అధికారులు మారిన విద్యుత్ తో ప్రమాదాలు జరుగుతున్న కానీ విద్యుత్తు అధికారులు ఇంకా మారడం లేదని అన్నారు విద్యుత్తు ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తంగళ్ళపల్లి నరసింహారెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిద్దతులను కొత్తపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులను మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు.రేకుర్తికి చెందిన దుర్గం కృష్ణ సాయి 24 , గాలిపల్లి శివ !! హరీష్, జువైనైల్ ముగ్గురు స్నేహితులుగా ఉండేవారు. కూలి పని చేయగా వచ్చే డబ్బులు సరిపోక గంజాయి కి బానిసై ముగ్గురు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని, రెండు రోజుల క్రితం ర్నానగర్ లో ఒక ఇంటి ముందు పార్కింగ్ చేసి యున్న యమహా మోటార్ సైకిల్ ను, నవ భారతి స్కూల్ దగ్గరలో ఒక హీరో హోండా ప్యాషన్ ప్లస్ బండ్లను దొంగలించినారు. ఒక ఇంటి తాళం తీసి ఇంట్లోకి వెళ్లి, బీరువాలో ఉన్న రెండు జతల చెవి కమ్మలు, ఒక చిన్న ఉంగరం, ఒక జత వెండి పట్టగొలుసులు, ఒక మొలతాడు తీసుకుని, వాటిని ముగ్గురం కలిసి దొంగలించారు.అట్టి నిందితులను జువైనైల్ ను సిఐ బి.కోటేశ్వర్ అద్వ్యర్యంలో సాంబమూర్తి యస్. ఐ, హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పాల్ , కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్ లతో టీం ఏర్పాటు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిళ్లు, బంగారు ఆభరణాలు విలువ రూ.30000/ స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని సీపీ అభినందించారు.



## పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి సీనియర్ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్

**రామగిరి, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని బిజెపి సీనియర్ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక విఫలమయ్యిందని, కొత్త పెన్షన్ల మాటే ప్రస్తావించడం లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వకపోవడం బాధాకరమని, చాలామంది భర్తలు చనిపోయి వితంతువు పింఛన్లు రాక, ఒంటరి మహిళలు, మరి కొందరు వృద్ధులుగా మారి సంవత్సరాలు గడుస్తున్న వారికి పెన్షన్ మంజూరు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ఇచ్చి తప్పిందని అన్నారు. అధికారంలోకి రాగానే వృద్ధాప్య పెన్షన్లు 4000 నుంచి 6000 చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చకపోవడం, అధికారం కోసం అనేకమైన హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భీమన్న ఆలయంలో ప్రారంభమైన శివ దీక్షలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మండల శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఒక్క రోజే దాదాపు 200 మందికి పైగా భక్తులు శివ దీక్ష మాల వేసుకున్నారు. శివరాత్రి వరకు దీక్షలు ఉంటాయి. 41 రోజులు దీక్ష చేసే వారు సోమవారం మాల వేసుకున్నారు. శివ దీక్షలు మహాశివరాత్రి వరకు ఉంటాయని శివరాత్రి రోజు దీక్ష విరమణ చేస్తారని గురు స్వామి తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రతి ప్రయాణం సురక్షితం

పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్

ట్రాఫిక్ రూల్స్, భద్రతపై విద్యార్థులకు అవగాహన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రతి ప్రయాణం సురక్షితమని, ప్రమాదాలు దూరంగా ఉండవచ్చని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌లో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఎలుకల మందు మింగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలంలోని గుంపుల గ్రామస్తుడైన మేకల సదయ్య తండ్రి ఓదెలు వయసు 54 అను వ్యక్తి కూలి పని చేస్తూ రోజు మద్యం సేవించేవాడు తేదీ 4 జనవరి 26న అందాజా రాత్రి 8 గంటల సమయంలో మద్యం మత్తులో అంబారు అనుకోని ఎలుకల మందు మింగి వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు గమనించి జమ్మికుంట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా మెరుగైన చికిత్స కోసం వరంగల్లోని ఎంజీఎం హాస్పిటల్ తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ నాలుగు గంటల 30 నిమిషాలకు మృతిచెందినాడని మృతిని కుమారుడు మేకల రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

# మన్నెగూడెం చెరువు తూము ఓపెన్

## వృధాగా పోతున్న నీరు

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలం మన్నెగూడెం గ్రామ ప్రజల జీవనాధారమైన ప్రధాన చెరువుకు ప్రమాదం పొంచి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు చెరువు తూమును తెరిచి వదిలేయడంతో నీరు వృధాగా కిందికి పోతోంది. నిండుకుండలా ఉండాల్సిన చెరువు క్రమంగా అడుగంటుతుండటంతో గ్రామమంతా ఆందోళన వాతావరణం నెలకొంది. గత రెండు రోజులుగా చెరువు తూము ద్వారా భారీగా నీరు బయటకు వెళ్తోంది. సాగునీటి అవసరం లేని ఈ సమయంలో కావాలనే తూమును తెరిచినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ విధంగా నీరు వృథాగా పోతే రాబోయే వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడి తప్పదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మత్స్యకారులు ఈ



చెరువు పైనే ఆధారపడి జీవిస్తుండడం, చెరువు నీరు తగ్గితే చేపల పెంపకం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పొలాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోవడం, పశువులకు తాగునీరు లభించకపోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, చెరువు ఎండిపోతే చుట్టుపక్కల బావులు, బోరు బావుల్లో నీటిమట్టం తగ్గిపోయే ప్రమాదం కూడా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ నీటి వృధాపై ప్రభుత్వాధికారులు స్పందించాలని, చెరువు నుంచి వృథాగా పోతున్న నీటిని వెంటనే అడ్డుకోవడంతో పాటు, తూమును అక్రమంగా తెరిచిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అధికారుల హెచ్చరిక:** నీటి వృధాకు పాల్పడితే



చర్యలు తప్పవని వేములవాడ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు టి ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తికి, చెరువు నీటికి నష్టం కలిగించడం చట్టరీత్యా నేరమని, మళ్లీ ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

# కోరుట్ల వార్త

## పాడి పశువుల గర్భకోశా ఉచిత వైద్య శిబిరం

**చొప్పదండి ప్రభాతవార్త,**



తెలంగాణ పశు గణాభివృద్ధి ,తెలంగాణ పశు వైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాడి పశువుల గర్భ కోశ ఉచిత చికిత్స శిభిరం. చిట్యాలపల్లి గ్రామం లో నిర్వహించారు. ఈశిబిరం లో కరీంనగర్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ లింగారెడ్డి రైతులకు పశు గ్రాసం ,సమీకృత దాణా , నట్టల మందుల వినియోగం,గర్భ కోశ వ్యాధులు ,పాడి పశువుల పెంపకం ,ఎంపిక పైన అవగాహన కల్పించారు ,మొత్తం 93 పశువులకు చికిత్స చేశారు,రైతులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో చొప్పదండి మండల పశు వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి , ఆర్నకొండ పశు వైద్యాధికారి సాడిగే రామకృష్ణ ,గ్రామ సర్పంచ్ బద్దెనపల్లి లక్ష్మీ ్మ, ఉప సర్పంచ్ సముద్రాల బాలు , గోపాల మిత్ర సూపర్వైజర్ రాంరెడ్డి ,గోపాల మిత్ర లు శ్రీనివాస్ , తిరుపతి,తిరుపతి, రైతులు నామ వేణుగోపాల్ రావు, బలుమురి సత్యనారయణ రావు, పశువైద్య సిబ్బంది లక్ష్మీ ్మ , తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న బాల వివాహ ముక్త్ భారత్ అభియాన్ 100 డేస్ స్పెషల్ కాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలంలోని కల్లూరు కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలలో ఉన్న పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు,లింగ సమానత్వం, లింగ వివక్షత, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం 2013 , మానసిక ఆరోగ్యం, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనే దానిపై, భేటీ బచావో భేటీ పడావో పథకాలపై వివరించారు. ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం , జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి కేంద్రం సిబ్బంది గౌతమి షి టీం మెంబర్ మంజుపాఠశాల బృందం విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు రెడ్డి జన సంక్షేమ సంఘ సన్మానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఉపసర్పంచ్ లుగా ఎన్నికైన మేడిపల్లి మండలం తొంభరావుపేట సర్పంచ్ నల్ల గంగారెడ్డి, భీమారం మండలం లింగంపేట సర్పంచ్ వెల్మ సుప్రియ హరీష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులను ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి జన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజారెడ్డి, కోశాధికారి కాలగిరి రాజేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, కొప్పెర లింగారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు, మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన ఆయా గ్రామాల రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



## కృషి సఖిలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా జిల్లాలోని 20 మండలాలకు సంబంధించిన కృషి సఖిలకు ధ్రువీకరణ పత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అందజేశారు. శిక్షణ పొందిన కృషిసఖీలు తమ తమ మండలాలలోని ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులకు సహాయ పడవలసి ఉంటుందని చెప్పారు. వ్యవసాయంలో ముఖ్యపాత్ర వహించే మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయంలో ప్రావీణ్యత పొందడంతో ఇబ్బంది లేకుండా ఈ పద్ధతిలో వ్యవసాయం చేయవచ్చునని, మహిళా రైతులకు ముందు వరుసలో ఉంచి ఈ విధానంలో శిక్షణ ఇచ్చామని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. జన వికాస ఎన్జీవో, ఇతర ప్రకృతి వ్యవసాయ వక్తలు పాల్గొన్నారు.

## జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల గుంలాపూర్, హాజీపురా, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలను జిల్లా సెక్టోరియల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారము మాధ్యహ్న భోజనంను పెట్టాలని, పరిసరాల శుభ్రత పాటించాలని, ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమం 3వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాబోయే ఎస్ఎస్సి పరీక్షలకు విద్యార్థుల సంసిద్ధులను చేయాలని, ఎస్ఎస్సి ప్రత్యేక తరగతులను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు నిషత్ అంజూమ్, ఉదయరూప, వి.గంగాధర్,సిఆర్పి పి.గంగాధర్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించిన సర్పంచ్ మదాం రవి

**కథలాపూర్ ప్రభాతవార్త**

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను సోమవారం సర్పంచ్ ముదాం రవి సందర్శించారు. ఆరోగ్యలక్షి ్మ అంగన్వాడి స్థాయి సమావేశం నిర్వహించారు. సర్పంచ్ ము దం రవి మాట్లాడుతూ గర్భిణిస్త్రీ లు. బాలింతలు ఇంట్లో తీసుకుని ఆహారం కాకుండా అదనంగా పోషకా విలువలు గల ఆహారం తీసుకునేలా అంగన్వాడి కేంద్రం కు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు అనంతరం మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఉప సర్పంచ్ చిటుకూరి మల్లయ్య. వార్డు సభ్యులు. అంగన్వాడీలు సోమలత. నునుగొండ ప్రతిభ. సునంద. ఆర్ బి ఎస్ స్వప్న.ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ నాయకులతో సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త :**




పట్టణంలోని మున్సిపల్ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ నాయకులతో సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణంలోని 33 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులపై అభ్యంతరాలు, ఫిర్యాదులపై రాజకీయ నాయకుడు చర్చించడం జరిగిందన్నారు. ఇట్టి ప్రతులను పట్టణంలోని రెవెన్యూ, మున్సిపల్, తహసిల్దార్ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లపై సమాచార నిమిత్తం ప్రకటించినదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్లలోని ఎమ్మెల్యే కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి సంబంధించిన రూ. 12 లక్షల 46వేల విలువగల 37 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శాసన సభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాలతోపాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలి వస్తున్నారని, ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. నాంపల్లి గుట్టకు రోప్ వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలున్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందని తెలిపారు. వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాగా సంబంధిత విషయాలపై మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడిగి విషయాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



పోస్ట్ ఆఫీస్ సేవలు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశీరాం అన్నారు సోమవారం మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల కు పోస్ట్ ఆఫీస్ అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు అనంతరం డివిజన్ సూప రెండెంట్ శివాజీ మాట్లాడుతూసబ్ ఆఫీసులో అన్ని రకాల సేవలు అనగా రికరింగ్డిపాసిట్స్ టైమ్ డిపాసిట్స్, సుకన్య సమృద్ధి యోజన, సినియర్ సిటిజన్స్, కిసాన్ వికాస్ పాత్ర, సేవింగ్స్ అకౌంట్ తపాల జీవితభీమా మొదలగు సేవలను స్పీడ్ పోస్ట్ మికింగ్, మనీ ఆర్డర్ బుకింగ్స్ సేవలను ఉన్నాయని ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్లా జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ వేణు సర్పంచులు అంబడి చైతన్య, పశువుల పోచయ్య ఉపసర్పంచ్ జింక రేవతి వార్డు మెంబర్ జింక వెంకటి తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్, పాలకవర్గానికి సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, పాలకవర్గ వార్డు సభ్యులను అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తూరి స్వామి మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కొడిమ్యాల గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ, వీధి దీపాలు, చెత్త నిర్వహణ వంటి సమస్యలు లేకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పాలకవర్గం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, బీఎస్పీ నాయకులు పెంట మల్లేశం, పెంట రామయ్య, కొత్తూరి సతీష్, సాయి నగేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధ తాళలేక వలస కూలీ ఆత్మహత్య

## కేసు నమోదు చేసిన పోలీసులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు చెందిన ఓ వలస కూలీ అనారోగ్య సమస్యలతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి మహారాష్ట్రకు చెందిన భీమ్ రావు బిలోజీ హోళీ సుమారు 40 సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లాలోని తాటిపల్లి గ్రామానికి వలస వచ్చారు. అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా భీమ్ రావు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో అనారోగ్యం సమస్యలపై మనస్తాపం చెందిన,ఆదివారం రాత్రి తాటిపల్లి గ్రామంలోని చేదా బావి వద్ద ఉన్న ఇనుప పైపుకు తాడుతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు.మృతుడి కుమారుడు హోళీ ప్రశాంత్ 30 ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్

చందుర్తి ప్రభాతవార్త:



గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు న్యాత నవీన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.గురుకుల ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జనవరి 21 వరకు కొనసాగుతుందని, అలాగే ఫిబ్రవరి 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రేమ వివాహం చేసుకున్నామని కులం నుండి బహిష్కరించారు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



బీర్పూర్ మండలం సోమన్ పల్లి గ్రామానికి చెందిన నేతకాని కులానికి చెందిన సంగీత మరియు నాయకపు కులానికి చెందిన పవన్ 2023 ఏప్రిల్ 30వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నామని వివాహం అయిన తర్వాత పవన్ కుటుంబ సభ్యులు మరియు కులస్తులు తమను కులం నుండి బహిష్కరించారని అందువలన తాము గ్రామంలో మరియు సమాజంలో వివక్షను అవమానాలను ఎదుర్కొంటున్నామని ఇకనైనా తమను కులంలోకి తీసుకునే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో సంగీత మరియు పవన్ దంపతులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు

# మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి : ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

## శాలివాహన క్యాలెండర్ ఆవిష్కరణ

## నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి సూచించారు. సోమవారంమండలంలోని నిజామాబాద్ గ్రామంలో మండల కుమ్మర సంఘ భవనంలో 28 గ్రామాల నూతన ఎన్నికైనా సర్పంచులకు సన్మాన కార్యక్రమం, క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్య అతిథి ఎస్సై ప్రశాంత్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి చేస్తే, మండలం, జిల్లా, రాష్ట్రం , దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. అనంతరం గెలుపొందిన నాయకులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కా ర్ బాలాజీ, శాలివాహన మండల అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు, నాయకులు వంగపల్లి శ్రీనివాస్, వంగపల్లి దేవరాజు, యూత్ నాయకులు రాము, శోభన్, పరశురాములు, రాజయ్య,అంజయ్య, భూమలింగం, రవి వివిధ గ్రామాల అధ్యక్షులు వివిధ గ్రామాల్లో గెలుపొందిన ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.

# ప్రతిభ కనబరిచిన శ్రీవాణి విద్యానికేతన్ విద్యార్థులు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

ఈ నెల 4న గోజుర్యూ కరాటే దూ అసోసియేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో సీతారాంపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వి.ఘనసంకేత్, ఎస్.శ్రేయస్, జె.పవన్ తేజ్, కె.దీక్షిత, టి.అశ్రిత్ పాల్గొని ప్రతిభ కనబరిచి పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో వీరిని పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, కరాటే మాస్టర్ నాగరాజు, ఇన్‌ఛార్జి అశోక్ అభినందించారు.




# మహిళలకు చీరల పంపిణీ

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వచ్చినటువంటి 50 చీరలను సోమవారం గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్ పంపిణీ చేశారు అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్ ను అలాగే పాలకవర్గాన్ని అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు సన్మానం చేసినారు ఈ కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి ఏ అమూల్య ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ వార్డు మెంబర్లు బండి రాజ్ కుమార్ కనుకుట్ల శ్రీనివాస్ టి అహల్య ఆర్ సుస్మిత స్కూల్ హెచ్ఎం సంతోష్ స్కూల్ టీచర్ సుమలత అంగన్వాడీ టీచర్ మోనిక ఏఎన్ఎం శ్రీమతి ఆశా వర్కర్ సరోజన కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలనలో ప్రజా సంక్షేమం లక్ష్యంగా పని చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మ రించిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్ లో మెట్‌పల్లి పట్టణ,మండల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఇందులో భాగంగా మెట్‌పల్లి మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాల కింద రూ.72,08,352/ల విలువగల చెక్కులను, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలం,పట్టణానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు రూ.14,88,000/ల విలువగల 56 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ– అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వమే పని చేసిందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేదని, రైతులను అన్నివిధాలా మోసం చేసిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బంగారుకాళ్ల కిశోర్,అంగడి పురుషోత్తం,బోయినపల్లి చంద్రశేఖర్ రావు,నల్ల తిరుపతి రెడ్డి,పీసు తిరుపతి,నోముల లక్ష్మారెడ్డి,ఒజ్జెల శ్రీనివాస్,మొరపు తేజ,ప్రజాప్రతినిధులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ముసాయిదాపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ముసాయిదాను మున్సిపల్ అధికారులు ఈనెల 1న విడుదల చేశారు. ఇట్టి ఓటర్ల జాబితా ముసాయిదా పై అభ్యంతరాలు, ఆక్షేపణలు, ఫిర్యాదులు సోమవారంతో ముగిసింది. వార్డుల వారిగా ఓటర్ల ముసాయిదా జాబితాపై అన్ని ప్రధాన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ మోహన్ సోమవారం సమావేశమయ్యారు. ఈ ఓటరు జాబితా ముసాయిదా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరడంతో... వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డు యొక్క డీలిమిటేషన్ బౌండరీ ప్రకారం ఓటర్లను సంబంధిత వార్డులోనే చేర్చాలని కమిషనర్ ను కోరారు. అనంతరం కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ప్రచురించిన ఓటర్ల ముసాయిదా జాబితాలో ఇంకా ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అట్టి అభ్యంతరాలను మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 10 లోపు సమర్పించాలని కోరారు. తుది ఓటరు జాబితా ఈ నెల 10న విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అఖిల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతా నియమాలతో ప్రాణాలు పదిలం

### -- ఎంవిఐ కంచి వేణు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



వాహనాలు నడిపే వాహనదారులు భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలు పదిలంగా ఉంటాయని హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా మాస ఉత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లు, క్లీనర్లతో భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల వాహనాలు నడిపే డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆ వాహనాల డ్రైవర్ల స్టీరింగ్ లోనే దేశ బావి పౌరుల ప్రాణాలు ఉన్నాయన్నారు. పాఠశాల వాహనాలు నడిపే డ్రైవర్లు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఇతర సమస్యల గురించి ఆలోచనలు చేయరాదని అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదరహిత తెలంగాణగా మార్చడానికి తాము కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్ నెస్ ను ఆయన తనిఖీ చేశారు. డ్రైవర్ల ను, క్లీనర్లను రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవ రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ పోలీసులు కత్తుల నాగరాజు, బి. సురేష్, ట్రస్మ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, పి. రవీందర్ రెడ్డి, డి. కోటేశ్వర్ యాదవ్, పి. కిరణ్ కుమార్, వివిధ పాఠశాలల డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో మున్సిపల్ కమీషనర్ సమావేశం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



త్వరలో జరగనున్న మున్సిపాలిటీ రెండో విడత సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారితో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో ఉన్నవి 30 వార్డుల ఓటరు జాబితా ముసాయిదాలు తయారు చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు... చేర్పుల కోసం సోమవారం వరకు గడువు విధించారని, పలు దరఖాస్తులు సైతం వచ్చాయని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారమే రిజర్వేషన్లు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, సిపిఐ నాయకులు రాజు, అనిల్, సైదిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల,జగ్గసాగర్ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా గ్రామాల సర్పంచులు గూడురు తిరుపతి,పుల్ల జగన్ లు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్ లు పిల్లల కు అక్షర బ్యాసం,అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లు అనిరెడ్డి రాజశేఖర్, చిన్నయ్య,అంగన్వాడి టీచర్ లు నీరజ, లావణ్య, లత,రాధిక, లక్ష్మి, ఉమా,తాటికొండ శారద,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన మెట్ పల్లి బార్ సభ్యులు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త



మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంపిణి చేసారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులు విధులు సక్రమంగా నిర్వహించాలి అని అన్నారు .ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగేల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, కార్యవర్గ సభ్యులు గజభీంకర్ వెంకటేష్ ఉన్నారు.

## ఆత్మకూర్ ఇసుక రీచ్ రద్దుకై కలెక్టర్ కు వినతి

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ పెద్ద వాగులో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు జిల్లా కేంద్రంలో ప్రజావాణి లో ఆత్మకూరు గ్రామం తరపున సోమవారం వినతిపత్రం అందజేశారు.పెద్ద వాగులో ఇసుక తరలించడం వల్ల గ్రామంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని,వ్యవసాయ పంటలకు సైతం నీరు సరిపోవడం లేదని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,విడిసి అధ్యక్షులు పుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో



మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

## అధికారం కోల్పోయే తర్వాత జనం గుర్తుకొస్తున్నారా

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

అధికారం కోల్పోయిన తర్వాత జనం గుర్తుకొస్తున్నారా అని జాగృతి బాధితుల సంఘం నాయకుడు అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి దాదాపుగా 20 సంవత్సరాల క్రితం మొదలై తెలంగాణ ఉద్యమంలో మమేకమై పోరాడినటువంటి సంస్థలో, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీల సహకారంతో జాగృతి అంచలంచెలు ఎదగడం జరిగిందన్నారు. బడుగు బలహీనవర్గాల కార్యకర్తల కృషితో కల్వకుంట్ల కవిత అధికారం వచ్చిన తర్వాత అందలమెక్కి, అధికార గర్వంతో కార్యకర్తల భుజాలను తొక్కి విలాసవంతమైన జీవితం అనుభవించిందన్నారు.తన గురించి పని చేసిన కార్యకర్తలను మరిచి, జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా తమ ఉనికి చాటుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనం బాట అనే కార్యక్రమంతో



రావడం సిగ్గుచేటు అన్నారు . ఎక్కడ కూడా ఆదరణ లభించకపోవడంతో డబ్బులు పంచి, జనాలను మభ్యపెట్టి కొంతమందిని కూడా పెట్టి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే ఈ పర్యటన చేయడం జరుగుతుందన్నారు . జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా , ఎంపీగా పదవులు పొంది నాయకులను కార్యకర్తలను , ప్రజలను మర్చిపోయారని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో జరిగిన నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అధికారం కోల్పోయిన తర్వాత రావడం సిగ్గుచేటు అన్నారు. సిరిసిల్లలో ఉన్న బీడీ కార్మికులకు కనీసం పెన్షన్ విషయంలో ఇంతవరకు మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి కృషి చేస్తా అన్న కవిత రాష్ట్రంలో ఎంతోమంది మహిళలకు అన్యాయం జరిగిన ఎందుకు మాట్లాడలేదన్నారు

## ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. :**

జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు. ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్ లలో ప్రస్తుత నీటి



మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవాం**

్త..తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మోర నిర్మల,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి అంతయ్యకు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర నిర్మల,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయులకు సోమవారము సన్మానం నిర్వహించారు. సావిత్రి బాయ్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ సేవాసమితి ఎమ్మార్పీఎస్ నాయకులు మంగలి చంద్రమోళి ఆధ్వర్యంలో పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళలకు చదువు చెప్పి ఎన్ని ఆటంకాలను సృష్టించిన మొక్కవోని ధైర్యంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన మహాయోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహనీయులు ఆశయాలను కొనసాగిస్తూనే వారి ఆలోచన విధానాలను అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై సమాజ సేవ నిర్వహించాలని కోరారు. పాఠశాల చెందిన పలువురు మహిళా ఉపాధ్యాయురాలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ఉప సర్పంచ్ ల ఫోరం ఎన్నిక

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ల ఫోరం బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షున్ని ఎన్నుకునే క్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ఉపసర్పంచులు రెండు క్యాంపులు నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఉపసర్పంచుల క్యాంపులో ఆసాని శ్రీకాంత్ రెడ్డికి మద్దతుగా 18 మంది సానుకూలంగా మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరికొందరు ఉపసర్పంచులు ఈ ఎన్నిక చెల్లదంటూ వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని అక్కడనుండి పంపించి వేశారు.తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం,మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించగా తంగళ్ళపల్లి మండలానికి సంబంధించిన ఉపసర్పంచ్లు 14 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా ఉంటూ,నలుగురు బిజెపి ఉపసర్పంచ్లు తటస్థంగా ఉండడం వల్ల ఎవరికి పూర్తిస్థాయిలో కోరం లేనందున,కొంతమంది బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడుతూ భయ బ్రాంతుల గురిచేస్తూ ప్రస్తుత ఉపసర్పంచ్ ఫోన్లు గుంజుకుని బెదిరిస్తున్న క్రమంలో తర్జనభజన అనంతరం సోమవారం యాస సందీప్ కుమార్ అధ్యక్షులుగా,ఉపాధ్యక్షులుగా గుడిసెల అనిల్ లింగంపల్లి, ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా పుట్ట భాను, కార్యదర్శిగా బుర్రక రాజేశం, కోశాధికారిగా సిరిసిల్ల, సురేష్ సాంస్కృతిక కార్యదర్శిగా, కొండ శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులుగా కంకణాల నాగరాజు,వేల్పుల సిరిసిల్ల వంశీ, భయం తిరుపతి,చీమల ప్రశాంత్ లను ఎన్నుకున్నారు.అనంతరం ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో గల ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సర్పంచుల హక్కులను కాపాడే విధంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్లు,నాయకులు పాల్గొన్నారు.అనంతరం తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ఉప సర్పంచ్ ల మండల కమిటీకి సన్మానం చేశారు.





## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి 129 దరఖాస్తులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర వార్షికోత్సవ సంబురాలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త.**



: సహస్ర జూనియర్ కళాశాల 6వ వార్షికోత్సవ వేడుకలు "సహస్ర ప్రగ్యాన్ 2026" పేరిట సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విజయాలు మనకు స్థైర్యాన్ని ఇస్తే అపజయాలు మనకు అనుభవాలని నేర్పిస్తాయని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సమావేశం లో డైరెక్టర్ లు నరేష్ కుమార్, రాజు, పవన్ కుమార్, కుమారస్వామి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ది మాస్టర్‌మైండ్స్ స్కూల్' క్యాలెండర్ ఆవిష్కరన



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్ రూపొందించిన క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ మహేశ్ బిగితే సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్ శ్యామ్, యల్లారెడ్డిపేట ప్రిన్సిపల్ లవన్ , ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజారాం, అరుణ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### -పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, మెట్ పెల్లి ఆర్డీవో , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్ , సంతోష్ , శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు అక్రమ అమ్మకాలు ఆపివేయాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామం లోని ప్రభుత్వ సర్వేనెంబర్ 437లో దాదాపు 500 ఎకరాల గుట్ట నుండి గత కొన్ని రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తు న్నారని సంబంధిత మైనింగ్ శాఖకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అక్రమంగా మట్టన్ని తరలించడం వల్ల తమ గ్రామంలో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుం దని అంతేకాకుండా గ్రామానికి రావలసిన ఆదాయం రాకపోగా అక్రమంగా గుట్టను కబ్జా చేసి అక్రమార్కులు అక్రమ అమ్మకాలకు పాల్పడుతున్నారని నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ కుకునూరి వంశీ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు సర్పంచ్ ఆధ్వర్యం లో సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ విజ్ఞప్తిగా అనుగుణంగా 437 సర్వే నెంబర్ లో జరుగుతున్న అక్రమ మైనింగ్ అక్రమ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అక్రమ మైనింగ్ లకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్రమ తవ్వకాలు ఆపాలని కోరారు.

## ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో జనహృదయనేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జీవన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు జనహృదయంలో నిలిచిన నేత జనహృదయనేత ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారి అర్చన కార్యక్రమం నిర్వహించి అర్చకులు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, మాజి జెడ్పిటిసి ముక్క శంకర్, కమ్మనూరు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడేపు తిరుపతి, చెట్ల శేఖర్, రుద్దుల సత్తయ్య, మొండయ్య, ధనుంజయ్, మంగేల ఉప సర్పంచ్ విరేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అర్శకోట బంటీ మరియు వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు యువ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బి. చంద్ర క్యార్యదర్శి వేణు సంఘం సభ్యులు వీరన్న, ఖాన్, రాజేష్, గంగ రాజు, రాజవ్వ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి జన్మదిన వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని తదితర గ్రామాల్లో జనహృదయనేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు. పట్టణంలోని గాంధీ చౌక్, అంగడి బజార్, భూపతిపూర్, మూట పెల్లి, ఇటిక్యాల్, లింగాపూర్, కొత్తపేట్, బోర్నపల్లి గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత, యూత్ మండల, పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, బత్తిని నాగరాజు, నాయకులు నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్, షాకీర్, మున్నా, కడకుంట్ల నరేష్, బత్తిని భూమయ్య, కొమ్ముల ఆది రెడ్డి, తలారి రాజేష్, మండ రమేష్, కొత్తపెల్లి గోపాల్, చింతలపల్లి గంగారెడ్డి, మాలోతు ప్రసాద్, అశోక్, రాజారెడ్డి, మోబిన్, మసూద్, షంషీర్, రాకేష్, శివ, రాజీవ్, బోదాసు జలపతి, బొంగోని భూమాగౌడ్, ఆనందం కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

-సీనియర్ దంతవైద్య నిపుణులు, ఇంప్లాటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్

-టాస్క ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వృద్దాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభా వాలను చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రం బ్రహ్మణవాడలో ఉన్న అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్లకు, సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యల పరిష్కారముపై అవగాహన కల్పించారు. పలువురికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ళు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుంచి 40 శాతం మంది ఉంటారన్నారు. నోటి ఆరోగ్య సంరక్షణ ను నిరక్ష్యంల్ల చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయని, వృద్దాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు. నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వక పోతే వయసు పై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతాయన్నారు. ధీన్తో ఆహారాన్ని సరిగా నమిలితినలేని పరిస్థితి ఉంటుందన్నారు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తుంటాయని, ఈ సమస్యలకు ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కృత్రిమ దంతాలను అమర్చవచ్చన్నారు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడు వస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయని చెబుతూ పిల్లలకు, పెద్దలకు కలుగుతున్న పలు దంత సమస్యల పరిష్కారాలను సూచించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సి హన్మంత రెడ్డి,, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, ఎం.డి. యాకూబ్, ఎమ్.డి. ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, కే. సత్యానా రాయణ, కట్ట గంగాధర్, నాయిని సంజీవ రావు, బొబ్బటి కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు మానాల కిషన్, కార్యదర్శి సింగం గంగాధర్, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, రాయికల్ అధ్యక్షుడు వై. వేణుగోపాల్ రావు, మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ భద్ర మాసో త్సవాల్లో హనాల ఫిట్ నెస్ తనఖీ..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఐదవ రోజు కార్యక్రమం లో భాగం గా జిల్లా రవాణాశాఖ కరీం నగర్ పట్టణం లోని వివిధ పాఠశాలలు, కళాశాలల బస్సుల ను తనిఖీ చేయడం ద్వార ఆయా వాహనాల ఫిట్ నెస్ తో పాటు ,వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్స్ లు, ఫస్ట్ ఎయిడ్ పరికరాల ను పరిశీలించడం జరిగింది. ఈ క్రమం లో సదరు బస్సుల లో ప్రయాణం చేస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు , డ్రైవర్ల కు రహదారి భద్రత లో వాహనాల ఫిట్ నెస్ తో పాటు రోడ్ల పై ప్రయాణం చేసేటప్పుడు పాటించాల్సిన నియమాల ను వివరిస్తూ వారి చేత రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అదే విధం గా వివిధ పాఠశాలల, కళాశాలల బస్సుల యాజమాన్యాల కు వారి,వారి వాహనాల ఫిట్ నెస్ పట్ల జాగరూకత తో ఉంటూ పీరియాడికల్ గా ఫిట్ నెస్ చేయించుకోవాలనీ లేని పక్షం లో చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి.పురుషోత్తం,డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, యమ్.వి.ఐ. లు రవి కుమార్, ఏ.యమ్. వి.ఐ. లు స్రవంతి, హరిత రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వం సంప్రదాయాలను పాటించడం లేదు

**ఉద్యోగులపై ఒత్తడి పెరుగుతోంది**

**టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**కాళేశ్వరం సీఈ శ్రీనివాస్ గుప్తా**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ప్రభుత్వం గతంలో మాదిరిగా సంప్రదాయాలను పాటించడం లేదని కాళేశ్వర్ ఎఫ్ఏసీ సీఈ శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ఎస్సీ సమావేశ మందిరంలో టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ క్యాలెండర్, గోడ పోస్టర్ ఆవిష్కరణలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గతంలో ఉద్యోగులతో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం ఉండేదని, ఇప్పుడు వాటిని పాటించడం లేదని అన్నారు. అద్దె భవనాలలను ఖాళీ చేయాలనే నిర్ణయంతో అధికారులు, ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా అధికారులు ఉంటారని అన్నారు. కావాలని ఉద్యోగులను అధికారులు ఇబ్బంది పెట్టరని, ప్రభుత్వం నుండి వచ్చే ఒత్తిడి కారణంగా పనుల కోసం మాత్రమే ఒత్తిడి పెట్టాల్సి వస్తుందని తెలిపారు. ఉద్యోగులు ఆఫీసులో అన్నీ రికార్డులు నిర్వాహణ సక్రమంగా చేయాలని, కోత్తగా వచ్చిన ఉద్యోగులు పనులు నేర్చుకోవాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను అందరికీ కల్సికట్టుగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీఎన్జీవో సంఘానికి సంభ్యులే బలమని స్పష్టం చేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... టీఎన్జీవో సంఘానికి 80 ఏళ్ల చరిత్ర ఉందని, గత ప్రభుత్వంలో ఉద్యోగులుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నుమాని తెలిపారు. ప్రభుత్వాన్ని దించే శక్తి మనకుందని నిరూపించినామని అన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీని జితాలు ఇస్తున్న ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర స్థాయిలోనే పెండింగ్ లో ఉన్నాయని, ప్రతీ నెలా 1500 కోట్ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర నాయకత్వం కోరిందన్నారు. పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీలు, హెచ్ఆర్ఏలు, హెల్తు కార్డులు, టీఏ ల కోసం ధర్నా చేసే పరిస్థితి నెలకొందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల ఆరణ్య రోధనలు ఎక్కువయ్యాయని అన్నారు. 317జీవో తీసుకొచ్చి భార్యాభర్తలను విడదీసినారని తెలిపారు. ప్రాథమిక సభ్యులే సంఘానికి బలమని, సంఘం నుండి ఎలాంటి పిలుపునిచ్చినా సభ్యులందరూ పాల్గొనాలని, సహకరించాలని కోరారు. అధికారులు, ఉద్యోగులు కలిసి పని చేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. సంఘ నాయకులకు మద్దతుగా నిలుస్తూ సభ్యులు చైతన్యంగా ఉండాలని, నాయకులను ప్రభుత్వాలు అరెస్టు చేస్తే సభ్యులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ జగన్, టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పోలు కిషన్, అంబటి నాగరాజు, ఎన్డీపీఏలు వెంకటేశ్వర్ రావు, లెంకల రాంచంద్రారెడ్డి, జిల్లా, మండల ఉద్యోగ సంఘాల నాయకులు సరిత, వొంటెల ప్రసాద రెడ్డి, రవీందర్ రెడ్డి, గంగారపు రమేష్, వెంకటరెడ్డి, పవన్, అశోక్ రెడ్డి. ధనలక్ష్మీ ్మ, కరుణ, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శక ఎన్నికలే లక్ష్యం

**కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

పారదర్శకంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా ముసాదా ప్రకారం నగరపాలక సంస్థ ప్రచురించిన ఓటర్ల జాబితా అభ్యంతరాల నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ఆద్వర్యంలో వివిద రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి షెడ్యూల్డ్ ప్రకారం పోలీంగ్ బూత్ వారిగా ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. నూతన డివిజన్ల పునర్విభజన, డివిజన్ల వారిగా ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా మ్యాపింగ్, ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్డ్ వివరాలను ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. 66 డివిజన్లకు సంబంధించి ప్రచురించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితాపై పలు అభ్యంతరాలను వివిధ పార్టీల ప్రతినిధులు కమీషనర్ దృష్టికి తెచ్చారు. ప్రతి అభ్యంతరాన్ని పూర్తి స్థాయిలో పరిగణలోకి తీస్కోని క్షేత్ర స్థాయిలో ప్రతి ఓటర్ ను పరిశీలిస్తామని కమీషనర్ తెలిపారు. వార్డు ఆఫీసర్లతో పాటు బిఎల్ ఓ లను కూడ ప్రక్రియలో భాగం చేసి, డివిజన్ల వారిగా ఓజర్లను సవరణ చేసి, తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం అక్టోబర్ 1న పబ్లిష్ చేసిన ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రకారం మాత్రమే టీ ఈ మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రచురించిన ఓటర్ల జాబితాలో రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టికి తెచ్చిన రూరల్ ఓటర్లతో పాటు ఇంటి నెంబర్లు లేని ఓటర్లను కూడ గుర్తించి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరపాలక సంస్థకు వచ్చిన ప్రతి అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా, తగిన జాగ్రత్త చర్యలు చేపడుతామని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలను ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌ను కలిసిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తహసీల్దార్ క్రరె శ్రీనివాసరెడ్డి ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీతఅనిల్ గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా ఆఫీసులో కలిశారు. తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం గ్రామంలో సర్వే నెంబర్ 6లో అన్యాకాంతమవుతున్న స్థలాన్ని పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలను వెంటనే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే సర్వేయర్‌ను పంపి సర్వే చేయిస్తానని హామీ ఇచ్చారు.

# కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

పల్లెలు అభివృద్ధికి బాటలు వేస్తాయని,అన్ని రకాల వనరులకు కేంద్ర బిందువులని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో "ఆల్ఫోర్స్ పల్లె వైభవం" పేరుతో నిర్వహించినటువంటి ముందస్తు సంక్రాంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ




పండుగను చాలా విశిష్టంగా జరపడం ఒక గొప్ప ఆనవాయితీగా వస్తుందని నేటికీ ఈ సాంప్రదాయానికి కట్టుబడి ఉంటూ పండగ వైభవాన్ని చాటిచెప్పే విధంగా చాలా గొప్పగా నిర్వహించడం ప్రశంసనీయమని తెలిపారు. సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు భోగి మకర సంక్రాంతి కనుమ పండుగలతో ఘనంగా నిర్వహించుకుంటారని చెప్పారు. వివిధ రకాల పండివంటలను తయారు చేసి దేవునికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకంగా మహిళలు గౌరీ వ్రతాలు చేపట్టి నోములను ఆచరించి మహిళలకు పంచి పెడతారని తెలిపారు. ప్రధానంగా పల్లెల్లో ఈ పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని ఊళ్ళలో ఉన్న వారందరూ చాలా ఆప్యాయతతో బంధాలను పెంపొందించే విధంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు.. వేడుకలలో భాగంగా ప్రాంగణాన్ని చాలా అందంగా పల్లె వాతావరం ఉట్టిపడేలా అలంకరించారు.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సంక్రాంతి పండుగ వచ్చిందే తుమ్మెద నృత్య, ప్రదర్శన ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# క్రీడల్లో విజయం సాధించిన ఎఎన్సి,జాన్సన్,కోరా విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

జనవరి 4న కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వాహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నగరానికి చెందిన ఎఎన్సీ , కోర జాన్సన్ పాఠశాలకు చెంధిన రిత్విక్ సాయి,బవిత్ సాయి,వరుణ్ సాయి, సహస్ర,బింధుశ్రీ,,తనుప్రియ,సాన్విక తగిన ప్రతిభ కనభరచి వివిధ విభాగాలలో పథకాలు,సర్టిఫికెట్లు సాధించారు.పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరి కృష్ణ, వంగల సంతోషరెడ్డి లు విద్యార్థులకు మెమెంటోలు పుష్పగుచ్ఛంతో సత్కరించారు.



# ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం..

**ఓటర్ జాబితాను ఫిర్యాదుల మేరకు పున: పరిశీలిస్తాం..**

**మున్సిపల్ కమీషనర్లు అయాజ్, సమ్మయ్య..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త;;;*

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై రాజకీయ పార్టీల నేతలతో సోమవారం రెండు మున్సిపాలిటీల కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇంటి నెంబర్ ఆధారంగా పరిశీలించామని, మున్సిపాలిటీలకు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఓటర్ జాబితాను పున:పరిశీలించి తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించామని వాటిపై రాజకీయ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ ముసాయిదాలో ఎవైన అభ్యంతరాలు, సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ భూపాల్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, అశ్విని గాంధీ, రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణిలతో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన..**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు నిర్వహించు వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ నిర్వహించే ప్రాంతాలను ఆయన సునిశితంగా పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 30వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట టిపిఓ శ్రీధర్, టిపిఎస్ రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.






# ఇసుక లోడింగ్ లో నిబంధనలు పాటించాలి

**-- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..**

**-- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

*వీణవంక, ప్రభాత వార్త:*

టీజీఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పని తీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వే బిల్లులు డిడిలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని, లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని, ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని, ఆ మేరకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్ లారీల వివరాల నమోదు చేసే గదిలో సిసి కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిది రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్, సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకు ముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్, సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, ఈ మేరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ట్రైనీ ఐపిఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక, మానకొండూరు తహశీల్దార్లు అనుపమ, విజయ్, టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న సర్పంచ్ నకీర్త రాజు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నకిర్త రాజు తన హామీలను కార్యరూపంలోకి తెస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే గ్రామంలోని ఒక ఆడపిల్లకు కానుక భరోసా కార్డును సర్పంచ్ నకీర్త రాజు అందజేశారు. తాజాగా మరో ఆడపిల్లకు రూ. 5,116 నగదు అందజేసి ఆడపిల్ల భరోసా హామీని నిలబెట్టుకున్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 5,000 అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఇటీవల మరణించిన నాలుగు కుటుంబాలకు ఒక్క కుటుంబానికి రూ. 5000 చొప్పున 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ పంపిణీని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు నగదు అందజేయగా వంగపల్లి సర్పంచ్ నకిర్త రాజు కానుక భరోసా కింద నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నకీర్త రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నందున ప్రజల సహకారంతో కొండెంగెను తీసుకొచ్చి సమస్యకు పరిష్కారం చూపిస్తానన్నారు. అలాగే స్వర్గవ్రతమును పూర్తి చేసి గ్రామస్తులకు అందజేస్తానని చెప్పారు. గ్రామాభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలన్నదే తమ లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# గూడూరులో మినీ జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం మినీ జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ వనజ కళాధర్ నేతృత్వంలో మినీ జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకవర్గం వార్డు సభ్యులు పిల్లల రాజు, వనమాల నరేష్, గుడికందుల మధు, పాక రాజు, భయగాని సుమంత్, బండి నాగరాజు, బండి సుజాత నవీన్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి కళాధర్ మాట్లాడుతూ యువత క్రీడలలో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి రాణించాలని సూచించాడు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వలన మానసిక ఆరోగ్యం కూడా ఉంటుందని అన్నాడు. శారీరక దృఢత్వం పెంపొందించేందుకు క్రీడలు దోహద పడతాయని వారు అన్నారు. అలాగే క్రీడాకారులు ఆటపై దృష్టి పెట్టి, క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం, పటిష్టమైన భవిష్యత్తుకు నాంది పలుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఓసి ల సింహ గర్జన విజయవంతం చేయాలి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రత్యేక కమీషన్ లు ఏర్పాటు చేయాలని ఓసి జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహారెడ్డి ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఓసి కులాల సమస్యల సాధనకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, వాటిని సాధించుకోవాలనే లక్ష్యంతో ఈ నెల 11న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం లో లక్ష మంది ఓసి కులాల సభ్యులు పాల్గొనేలా ఓసిల సింహ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ సింహగర్జన గోడ ప్రతులను కమలాపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సభకు ఓసి కులాలైనా రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి కులాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓసి జేఏసి ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్, మండల జేఏసి నాయకులు కట్కూరి తిరుపతి రెడ్డి, కంభంపాటి ప్రసాద్, రాఘవ చార్యులు, చంద్రారెడ్డి, లింగారెడ్డి, పున్నం చందర్, శివ కుమార్, రమేష్, ప్రవీణ్, సంపత్, రవీందర్ రెడ్డి, సంపత్ రావు, తిరుపతి రెడ్డి, కొమురారెడ్డి, సమన్విత్ తదితరులు పాల్గొన్నారు.



# మన లక్ష్యం మేయర్ పీఠమే!

**రామగుండం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కోరుకంటి చందర్ స్పష్టం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ మేయర్ పీఠమే లక్ష్యంగా గులాబీ సైనికులంతా సమిష్టిగా పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మె ల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

**కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

అబద్ధాలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనను ప్రజలంతా అస్యహించుకుంటున్నారని కోరుకంటి చందర్ విమర్శించారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే మోసం ఉందని, రామగుండం నియోజకవర్గంలో గత రెండేళ్లుగా కూల్చివేతలు, కమిషన్లు ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నేతలకు దినచర్యగా మారాయని ఆరోపించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు

**కూల్చివేతలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తం**

పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారిని రోడ్డుపాలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. అర్ధరాత్రి కూల్చివేతలు, విధ్వంసాలతో ప్రజల ఆస్తులకు రక్షణ, భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండేళ్ల విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

**బస్తీబాటతో ఇంటింటికీ బీఆర్ఎస్ సందేశం**

రోజుకో డివిజన్ చొప్పున బస్తీబాట నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను జాగృతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతనే కార్పొరేషన్



ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార హస్త్రంగా మలచుకోవాలన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని గుర్తు చేయాలి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్‌లో జరిగిన అభివృద్ధి, గడప గడపకు సంక్షేమ పథకాలు, కళ్యాణలక్ష్మీ ‌ ్ర, సీఎంఆర్ఎఫ్, సిమ్స్ కళాశాల అభివృద్ధి, ప్రతి డివిజన్‌కు మెరుగైన రోడ్లు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాలను గోదావరిఖనికి తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.

**సోషల్ మీడియాలోనూ దూకుడు పెంచాలి**

సోషల్ మీడియాలో బీఆర్ఎస్ శ్రేణులు మరింత యాక్టివ్‌గా ఉండాలని, పార్టీ నాయకులు కేసీఆర్, కేటీఆర్‌లను కించపరిచే వీడియోలు, పోస్టులు వస్తే వెంటనే స్పందించి తిప్పికొట్టాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయరెడ్డి, కౌశిక హరి, మిర్యాల రాజిరెడ్డి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, మాజీ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బోడ్డు రవీందర్, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, మండల కిషన్‌రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, తోట వేణు, మేకల సమ్మయ్య యాదవ్, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, కౌటం బాబు, కాల్వ శ్రీనివాస్, జేవీ రాజు, ముదాం శ్రీనివాస్, బోడ్డుపల్లి శ్రీనివాస్, కోల సంతోష్ గౌడ్, సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్, ఉపసర్పంచ్ కరవేద స్రవంతి, శ్రీనివాస్ రెడ్డి, మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, బుర్రి వెంకటేష్, ముద్దసాని సంధ్యారెడ్డి, నూతి తిరుపతి, ఆర్శనపల్లి శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, గుంపుల లక్ష్మిశంకర్ గౌడ్, జక్కుల తిరుపతి, సింహాచలం రత్నాకర్, రాకం వేణు, తోకల రమేష్, చల్లా రవీందర్‌రెడ్డి, పిల్లి రమేశ్, కొలిపాక శరణ్య, మధుకర్‌రెడ్డి, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, యాసర్ల తిమోతి, ఇరుగురాళ్ల శ్రావణ్, పల్లే శ్రీనివాస్, గుర్రం పద్మ, రమ్య, సూజాత తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## సమ్మక్క సారలమ్మ జాతర దుకాణాలకు వేలం పాట

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



నారాయణపూర్,కొదురుపాక సమ్మక్క సారలమ్మ జాతర పలు దుకాణాలకు వేలంపాట నిర్వహించారు. కొబ్బరికాయలు, బెల్లం, తలనీలాలు, లడ్డు ప్రసాదం, శీతల పానీయాల దుకాణాలకు సోమవారం నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నారాయణపూర్ సర్పంచ్ గుడుగుల సతీష్, కొదురుపాక సర్పంచ్ ఉత్తమ కుమారి, సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలందరూ సంతోషంగా తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఎరవెల్లి రామారావు, కోదాటి తిరుపతిరావు, మాజీ ఎంపీటీసీ మండల రమేష్, ఈవో సదయ్య, కార్యదర్శి మంగ, రాజశేఖర్, మాజీ సర్పంచ్ సాగర్ రావు, వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి రంగాపూర్‌లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల 50 మంది వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమయ్యింది. ముఖ్య అతిథిగా రంగాపూర్ సర్పంచ్ గంట రమేష్, ఉప సర్పంచ్ కొండ శ్రావణ్, 5వ వార్డ్ మెంబర్ ఈర్ల సంతోష్ వెన్నెల, కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, పంచాయితీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం పి.శారద, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆర్.స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంట రమేష్ మాట్లాడుతూ గాయత్రి కళాశాల విద్యార్థులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావంతో ముందుకు వచ్చి తమ గ్రామ అభివృద్ధిలో భాగం కావడం అభినంద నీయమని, వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ ని పొందడానికి చుట్టూ ఉన్న సమాజాన్ని చదవాలని సమాజ సేవను అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ మొదటి రోజులో భాగంగా జడ్పీ హైస్కూల్ ఆవరణలో కలుపు మొక్కలు తీయడం, శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, అధ్యాపకులు ఎండి.ఖాదర్, ఎన్.ఆమని పాల్గొన్నారు.

## నాంపల్లి ఫౌండేషన్ ద్వారా శాలివాహన సంఘానికి భూమి అందజేత

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం రోజున నాంపల్లి ఫౌండేషన్ ద్వారా శాలివాహన సంఘానికి నాంపల్లి స్వామి తన సొంత భూమి నుండి రెండు గుంటల పావు గల భూమిని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నాంపల్లి స్వామి మాట్లాడుతూ ఇట్టి భూమిని శాలివాహన సంఘ భవన నిర్మాణం కోసం విరాళంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం శాలివాహన సంఘ నాయకులు నాంపల్లి స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి,వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి,తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,దావు సంపత్ రెడ్డి,వార్డు సభ్యులు సంగెం లత వేణుగోపాల్,కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటేలో అన్వితకు సిల్వర్ మెడల్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**




మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మి అన్విత కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించింది. మండలంలోని కందునురుపల్లి అనుబంద గ్రామమైన హనుమండ్ల పల్లి గ్రామానికి ఏడవ వార్డు సభ్యులు బోయిని విజయ వినోద్ ల కూతురు లక్ష్మి అన్విత టోర్నమెంట్ ఆర్గనైజర్ సురభి వేణుగోపాల్ నిర్వహించిన ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 12 ఇయర్స్ విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడంతో గ్రామ సర్పంచ్ చొప్పరి శైలజ అంజన్న, పాఠశాల ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్, వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య, కరాటే ఉపాధ్యాయురాలు శ్యామల, వ్యాయామ ఉపాధ్యా యురాలు వెంకటలక్ష్మి లతోపాటు పలువురు విద్యార్థిని లక్ష్మి అన్వితను ప్రత్యేకంగా అభినందించారు.

## సీనియర్ జర్నలిస్టుకు అండగా నిలిచిన తోటి జర్నలిస్టులు

**రూ.36వేల ఆర్థిక సహాయం అందజేత**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

తీవ్ర అనారోగ్యానికి గురై ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కలవేన రాజేందర్‌కు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ తరపున రాజేందర్ చికిత్స కోసం రూ.36వేలు పోగుచేసి రాజేందర్ సతీమణికి సోమవారం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటివారి సహాయం లేకుండా వైద్యం చేయించుకోలేని దురావస్థలో దిక్కుతోచలేని స్థితిలో జర్నలిస్టులు ఉన్నారన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయించుకోవాలంటే దిక్కులు చూడాల్సి వస్తుందని నిస్సహాయతను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కరువయ్యిందని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ, వైద్యం, ఆర్థికపరంగా ఆదుకునేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు, శ్రేయోభిలాషులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, సీనియర్ జర్నలిస్టులు కలెశెట్టి రాజు, కోశాధికారి ఆరెళ్ళి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీన్ రెడ్డి, సాబీర్ పాషా ఉన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన జీఎంకు మెడికల్ కార్డు అందజేత

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3 జీఎంగా విధులు నిర్వహించి, డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందిన నరేంద్ర సుధాకర రావుకు జీఎం కార్యాలయంలో ఆర్జీ 3, అడ్రియయాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వర రావు ఉద్యోగ విరమణ పొందిన వారికి సింగరేణి సంస్థ కింద వచ్చే సిపిఆర్ఎంఎస్ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం) మెడికల్ కార్డును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం ఉన్నారు.

# కొండగట్టు అభివృద్ధి కి మీ హయాంలో ఒక్క రూపాయి ఇస్తే చూపండి

## మాజీ ఎమ్మెల్యే కు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ సవాల్

మల్యాల ,ప్రభాతవార్త



కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు తెచ్చానంటూ చెప్తున్నా మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, తన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి తెచ్చింది ఉంటే జీవో నెంబర్, బడ్జెట్ హెడ్, అలాట్మెంట్ లెటర్ ఏదైనా ఒకటి చూపించి, చూపకపోతే మీరన్న రాజకీయ సన్యాసం మీరే గుర్తు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు, సోమవారం కొండగట్టు వై జంక్షన్ వద్ద యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ప్రకటనపై తీవ్రస్థాయిలో దుయ్యబడ్డారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం ఫండ్ నుండి కొండగట్టుకు ఒక రూపాయి అయినా ఇచ్చి నట్లయితే ఆధారం చూపించాలని, మాజీ ఎమ్మెల్యే చెబుతున్న ఫండ్ లెక్కలు ప్రభుత్వ ఫండ్ కాదనీ,అది కామన్ గుడ్ ఫండ్ అది కేవలం ఎండోమెంట్ శాఖకు చెందిన ఫండ్ మాత్రమేనని దీన్ని మాజీ ఎమ్మెల్యే ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు, కొండగట్టుకు గత ప్రభుత్వం నిధులు ఇచ్చినట్లయితే ఒక్క ఫైల్ అయినా చూపాలని,మీరు చేసిన పనులన్నీ ఎండోమెంట్ శాఖ దగ్గర ఉన్న భక్తుల డబ్బులతో చేసినవని శంకర్ గౌడ్ ఆరోపించారు, అంతేకాదు ఆధారాలతో చర్చకు వస్తానంటే అందుకు మా ఎమ్మెల్యే అవసరం లేదని, కేవలం యూత్ కాంగ్రెస్ సరిపోతుందని ఇందుకు మాజీ ఎమ్మెల్యే సిద్ధం కావాలని ఈ సందర్భంగా శంకర్ సవాల్ విసిరారు, నిజం ఏంటో ప్రజలే తెలుస్తారని ఆయన అన్నారు, కార్యక్రమంలో చొప్పదండి సోషల్ మీడియా ఇంచార్జ్ సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గాజుల అజయ్, శ్రీకాంత్ ,రాజు, మహేష్ ,జలంధర్ ,అనిల్, నిఖిల్, విజయ్, శ్రీనివాస్, ప్రకాష్ ,వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## ఓటర్ల జాబితా సవరణ చేయాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ఓటర్ల జాబితాన్ని సవరణ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు కు పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలసి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 14 వార్డులు ఉండగా అన్ని వార్డులలో సమానమైన ఓటర్లు లేరని ఒక్కొక్క వార్డులో ఒక్కొక్క తీరుగా ఓటర్ల నమోదు అయ్యారని పేర్కొన్నారు ఒక వార్డుల్లో 800 మంది ఓటర్లు ఉంటే మరో వార్డుల్లో వెయ్యికి పైగా ఉన్నారని పేర్కొన్నారు వార్డుల వారిగాఓటర్ల జాబితాను సక్రమంగా తయారు చేయాలని కోరారు.

## గ్రామ పంచాయతీకి సీసీటీవీ అందించిన దాతలకు సన్మానం

మల్యాల, ప్రభాతవార్త



అలజడులు, సంఘటనలు, దొంగతనాలు, వివిధ సంఘటనలో సహాయకరంగా ఉండే సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల తమ గ్రామ ప్రజలను,గ్రామాన్ని సురక్షి తంగా కాపాడు కోవాలన్న ఆలోచనతో మండలంలోని గుడి పేట గ్రామ పంచాయతీకి గ్రామానికి చెందిన కుసుమ సంధ్యా గణేష్, గౌరయ్యలు సోమవారం రూ, 12 వేల విలువచేసే సీసీటీవీని గుడి పేట సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డిలకు అందజేశారు, ఈ సందర్భంగా, సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో ప్రధాన వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షి తంగా గ్రామాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, కాగా, సీసీటీవీ విరాళంగా అందజేసిన కుసుమ సంధ్యా గణేష్, గౌరయ్య లను సన్మానించారు, ఉప సర్పంచ్ గొట్టె అనిత నరేష్, వార్డు సభ్యులు సుధాకర్ ,శంకరయ్య, జలపతి రెడ్డి ,మోహన్, బాలయ్య ,లక్ష్మీ ్మ నారా యణ, రాయమల్లు, రాజు ,సతీష్, భూమయ్య,, అజయ్‌లు పాల్గొన్నారు

## ముత్యంపేట దూదేకుల సంఘం అధ్యక్షుడిగా రజాక్



మల్యాల ప్రభాతవార్త

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ దూదేకుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా గ్రామ దూదేకుల సంఘం అధ్యక్షులుగా రజాక్, ఉపాధ్యక్షుడిగా సల్మాన్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీద్దీన్, జాయింట్ కార్యదర్శిగా నజీర్, కోశాధికారిగా సల్మాన్ సదర్ గా షాజహాన్, సలహాదారులుగా రఫీక్, జమీల్ లను ఎన్నుకున్నారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, జీవన్ రెడ్డి దర్శించుకున్నారు, సోమవారం తన జన్మదిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసివచ్చి ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సాంప్రదాయంలో స్వాగతం పలికి ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వాదాన్ని అందించారు,

## కోలపురి రమేష్ కు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి కోలపూరి రమేష్ తండ్రి కీ.శే. కోలపూరి హన్మయ్య జ్ఞాపకార్థం వైర్ లెస్ బ్లూటూత్ ఫోర్టబుల్ 50 వాట్స్ స్పీకర్ ఛార్జింగ్ సౌండ్ బ్యాక్స్ రూ. 17,500 విలువగల దానినిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ కు కు వితరణగా అందజేశారు ఈ సందర్భంగా ఆయనను సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమములో మండల అధ్యక్షులు కడారి గంగరాజు , పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ , సముద్రాల అంజయ్య , కొత్తూరి మహేష్ బిజిలి కనకయ్య కడారి శంకర్ , పెద్దెల్లి శ్రీనివాస్ , కడారీ రాజలింగం కొత్తూరి సుధాకర్ ,వడ్లూరి వాసు మాచర్ల లక్ష్మణ్ భూమేష్ , అనిల్, మహేష్,తిరుపతి,జోసెఫ్,స్వామి రామారావు, శ్రీనివాస్, ఉదయ్, చందు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త,



మున్సి పల్ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సిద్ధం కావడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు సమావే శాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలు రాజకీయం పార్టీల నాయకులు పడిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జిల్లా చిల్ల శ్రావణ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లూకా రాజేశ్వరెడ్డి పలు రాజకీయ పార్టీల నాయకులు చిల్ల వెంకటేశం తదితరులుపాల్గొన్నారు

## అనాధ విద్యార్థికి అండగా నిలిచిన విద్య ఫౌండేషన్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిఆర్నకొండ గ్రామానికి చెందినమ్యాకల ప్రవళిక తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారడంతో దత్తత తీసుకున్న విద్య ఫౌండేషన్ ఆ విద్యార్థికి అండగా నిలిచి ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ప్రవళిక బి ఫార్మసీ చదువు కోసం ఆర్థిక సహకారాన్ని కోరగా వారు అందజేశారు. దశలవారీగా ఆ చిన్నారికి124157 ను అందజేశారు.ఈ సందర్భంగా విద్య ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి మాట్లాడుతూ తమ సంస్థ తరుపున ఒక అమ్మాయి చదువు పూర్తవడానికి సహకరించిన దాతలందరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్య ఫౌండేషన్ చైర్మన్:పచ్చునూరి తిరుపతి,అమ్మాయి బాబాయి: రామకృష్ణ ,ఫౌండేషన్ సభ్యులు:,ఫైడా మహేష్,సామల వెంకటేష్,కటుకం నారాయణ,వల్లాల జగన్,వెంకటేశం బొడ్డుల,శేఖర్ సిరిపురం .తదితరులు పాల్గొన్నారు.

## చీకట్ల లచ్చయ్యకు ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గాయకుడు చీకట్ల లచ్చయ్యను ఘనంగా సన్మానించారు ఈ మేరకు చింతకుంట గ్రామంలో బెల్లపు కనకరాజు స్వగృహం లో మహా పడిపూజ కార్య క్రమము నిర్వహించారు.వారి ఈమేరకు చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి భక్తుడు చీకట్ల లచ్చయ్య పాల్గొని రామ మందిరం అన్న పాటను పాడి భక్తుల మన్ననను పొందాను ఈరోజు తన జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజలో స్వామివారి ఆశీస్సులు పొందారు ఈసందర్భంగా వారు శాలువతో సత్కరించారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్న సేవలను ప్రశంసించారు

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేములవాడ లో ఎస్. టి. ఓ అధికారి బాలరాజు చేతుల మీదిగా డైరీ. మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంజాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 23, 24 సంవత్సరంలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల బకాయిలు ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదనీ మరియు ఇప్పటివరకు రావలసిన ఐదు డిఏలు బకాయిలు ఉన్నాయని, పిఆర్సి కూడా ప్రకటించలేదనీ అన్నారు. హెల్త్ కార్డు విషయంలో జాప్యం జరుగుతున్నదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు వెంటనే హెల్త్ కార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కమ్మరి సత్తయ్య. ఐ దేవయ్య. వి శంకరయ్య. జగన్. అంజయ్య. వి భూమయ్య. ఆనందరెడ్డి, శ్రీనివాస్, ఆనంద చారి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ అభివృద్ధి

రుద్రంగి ప్రభాత వార్త:



బీఆర్ఎస్ హయాంలోనే జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ అభివృద్ధి జరిగిందని అన్నారు. ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేసాడని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ను కాంగ్రెస్ నాయకులు గత రెండు రోజుల క్రితం సందర్శించి పాఠశాలను ఎంఎల్ఏ అభివృద్ధి చేసాడని కాంగ్రెస్ నాయకుల అనడంతో బీఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశం నిర్వహించి వారి మాటలను తిప్పికొట్టారు. గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం మరిచారని, బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవతో మన ఊరు.. మన బడి కార్యక్రమంలో విద్యార్థుల భోజన సౌకర్యార్థం డైనింగ్ హాల్, రెండు అదనపు తరగతి గదులు నిర్మించారని గుర్తు చేసారు. సేవ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సైకిల్ స్టాండ్, కిచెన్ షెడ్డు నిర్మించమని, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో అదనపు కిచెన్ షెడ్డు, టాయిలెట్స్, సభ వేదిక నిర్మించారని అన్నారు. బడి ఆవరణలో బండ కనపడకుండా ఉండడానికి ఈజీఎస్ నిధులతో మట్టి పోసి దానిని చదును చేసి క్రీడా ప్రాంగణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందన్నారు. దీనికి తామే చేసామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ట్రైబల్ వెల్ఫేర్ నిధులను మళ్ళించి కొచ్చగుట్ట తండా రోడ్డును తమ స్వార్థ రాజకీయాల కోసం గ్రామంలో రోడ్డు వేసారన్నారు. ఇకనైన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని తామే చేసామని చెప్పుకోవడం మానుకోవాలని హెచ్చరించారు.

## మూడపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

చందుర్తి ప్రభాతవార్త:

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సర్పంచ్ మల్లేశ్వరి తో పాటు ఉపసర్పంచ్ వట్టెంల రవి లను రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో మహిళలు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చందుర్తి ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన నిర్వహకులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్సీ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా బిల్లు సకాలంలో అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలో భాగంగా పదివేల వేతనం వెంటనే అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు పని భద్రత, గుర్తింపు కార్డులు అమలు చేయాలన్నారు. పెరిగిన గ్యాస్, కోడిగుడ్ల, ధరలను నిరసిస్తూ ఈనెల 21న కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ నిరసన కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నర్సవ్వ, రాజవ్వ, లక్ష్మీ ,మల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పల్లి మక్త ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ముదిరాజు ఆలయ సమీపంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా జిన్న శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఛిద్రవేణి నరేష్, కార్యదర్శి గా జిన్న అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. సభ్యులుగా ఏనుగంటి దేవరాజ్, నాయిని ప్రభాకర్, నాగేందర్, రాజయ్య, పర్శరాములు, అంజయ్య, చందు, ప్రశాంత్ లు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

## పేరుక రాజుకు విశిష్ట కవి రత్న పురస్కారం

చందుర్తి ప్రభాతవార్త:



కవి, అనువాదకుడు, అక్షర సైనికుడు, ప్రఖ్యాత జాతీయ కవి పేరుక రాజు సాహిత్య, కథ రచనలో అందించిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి విశిష్ట కవి రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. నవభారత కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ డాక్టర్ రంజిత్, జె. ఎన్. రాజేంద్ర చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పేరుక రాజు గత కొన్నేళ్లుగా దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ కమిషన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని లక్ష్యంతో మై గిఫ్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. రాజు విశిష్ట కవి రత్న పురస్కారాన్ని అందుకోవడం పట్ల సర్పంచ్ మరాటి మల్లిక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య తదితరులు అభినందించారు.

# వేములవాడ వార్త

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు, రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బూత్ నిర్మాణ అభియాన్ రాష్ట్ర కార్యశాల కార్యక్రమానికి రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రతినిధులుగా సిరికొండ శ్రీనివాస్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ అభయ్ పటేల్ ల కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేసి సన్మానం సన్మానించారు, ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్ఐ శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతు సైబర్ క్రైం నిర్మూలనకు సంబందించిన వాల్ పోస్టర్ ను రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఎస్ఐ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత జాగ్రత్త వహించాలని, ఎవరు కూడా మోసపోవద్దని అన్నారు. యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని. లోన్ ఆప్ లో లోన్లు ఇస్తామని చెప్తూ సైబర్ మోసగాల్లు లింక్ లు పంపిస్తారని, ఎవరు కూడా లోన్ ఆప్ లో లోన్లు తోసుకోవద్దని అన్నారు. లాటరీల పేరిట, జాబ్స్ పేరిట, ఓటిపిల పేరిట జాగ్రత్త వహించాలని తెలిపారు. యూరియా కోసం కూడా ఫెక్ ఓటిపిలు పంపిస్తూ రైతులను మోసం చేసే అవకాశం ఉందని, విద్యార్థులు ఇంటికి వెళ్లి మీ తల్లిదండ్రులు మీ బంధువులకు స్నేహితులకు సైబర్ మోసాలు జరగకుండా జాగ్రత్త వహించేలా చూసుకోవాలని కోరారు. సైబర్ మోసం జరిగినప్పుడు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని మండల ప్రజలను కోరారు..

## గంగరాజిరెడ్డికు నివాళులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కులు దారం హన్మంత రెడ్డి తండ్రి గంగరాజి రెడ్డి అనారోగ్యంతో 10 రోజుల క్రింద మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని చందుర్తి మాజీ జెడ్పిటిసి సోమవారం పరామర్శించి గంగరాజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ దూది శ్రీనివాసరెడ్డి, కిష్టంపేట సర్పంచి మోకనపల్లి దేవరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలకృష్ణారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి నాయకులు ఏరెడ్డి మల్లారెడ్డి, విఠల్, దేవస్వామి ఉన్నారు.

# పని చేసే కార్యకర్తకు ఏదో రోజు తప్పక గుర్తింపు

-పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు

-మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయని మంత్రి

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రామగిరి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్‌లో పని చేసే కార్యకర్తకు ఏదో రోజు తప్పక గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్స్‌లో, కమాన్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. మంథని నియోజకవర్గంలో మాత్రం ఏళ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరుకోడని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈ సారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నాడని, గతంలో గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టారన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పోటీ పడి లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయారని ఆయన వాపోయారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకనీ ప్రశ్నించారు. అధికారంలో లేనప్పుడే వంద కోట్లు పెట్టిన మంథని ఎమ్మెల్యే ఇప్పుడు హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టిదోపిడి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు రెండేళ్ల కాలంలో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాలన్నారు. 2009 నుంచి 2014 వరకు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండి మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కానీ తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండి పనులు చేస్తే ప్రజలే గెలిపిస్తారని అన్నారు. అనంతరం ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను, వార్డు మెంబర్లను, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేజీ రవీందర్, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైచెర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మేదర బోయిన కుమార్ యాదవ్, మేకల సంపత్ యాదవ్, సర్పంచులు కొండవేన దివ్య సుధాకర్, పల్లె ప్రతిమా పివి రావు, మంథని చంటి, సుంకరి మహేందర్, నాయకులు కాపర్ బోయిన భాస్కర్, నాగేల్లి సాంబయ్య, విజ్జగిరి భూమన్న, అల్లం తిరుపతి, దేవ శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్, సైన్ల సత్యనారాయణ, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, వేగోళపు మల్లయ్య గౌడ్, అసం తిరుపతి, కొండవేన వెంకటేష్, రేండ్ల కుమారస్వామి, ఆకుల గట్టయ్య, హర్ష ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## సమ్మక్క సారలమ్మ జాతరకు మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన మంత్రి సీతక్క

ముత్తారం, ప్రభాతవార్త:



ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంత్రి సీతక్క ఆహ్వానించారు. సోమవారం మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్‌లకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క అమ్మవార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు వన దేవతల పూజారులు కాకా వెంక టేశ్వర్లు, సిద్ధబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల గదుల నిర్మాణానికి భూమి పూజ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట, ఆదివారంపేట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి సర్పంచ్‌లు మంతెన చంటి, ఇల్లందుల సంజీవ్ సోమవారం భూమి పూజ నిర్వహించి, పనులు ప్రారం భించారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ వరలక్ష్మి, ఆయా గ్రామాల ఉప సర్పం చులు సందెల రేణుక కుమార్, మేకల సునీత శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, వార్డు మెంబర్లు సతీష్, మైదం వెంకటేష్, చింతల అనిల్ కుమార్, ఆరెల్లి విజయ, నాంసాని శైలజ, చెవుల సౌజన్య, గుడిసెల భూలక్ష్మి, గుడిసెల శ్రీనివాస్, కన్నూరి నర్సింగరావు, అట్టే తిరుపతిరెడ్డి, కొమ్ము బీరయ్య, ఏలువాక బుచ్చయ్య , మైదం సత్యనారాయణ, లచ్చయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ గడ్డం వంశీకృష్ణ

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి రిటైర్డు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీలో సింగరేణి రిటైర్డు కార్మికులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను రిటైర్డ్ కార్మికులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ కార్మికులు పింఛన్ రూ.10 వేలకు పెంచాలని, హెల్త్ కార్డు 25 లక్షల రూపాయలకు, హెల్త్ కార్డు కొత్త పద్ధతి 60వేలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని కావున హెల్త్ కార్డు పాత పద్ధతి 40 వేల రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ వంశీకృష్ణకు రిటైర్డ్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, రిటైర్డ్ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, ప్రస్తుతం అందుతున్న అరకొర పెన్షన్ సరిపోవడం లేదని. ఈ నేపథ్యంలో రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలనే డిమాండ్‌ను పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రానున్న రోజుల్లో రామగిరి ఖిల్లాను ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రాంతానికి ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికులు నూనె రాజేశం, చేలకల జవహర్, పట్నం సత్యనారాయణ, కొండ సమ్మయ్య, రాసూరి రాజయ్య, బుద్దార్తి మల్లయ్య, బోనాల మల్లయ్య, కొప్పుల రవీందర్‌రావు, చిట్టవేన రాజేశం, కట్కూరి శంకరయ్య, కన్నూరి పోశం, తోట కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

# మంథని వార్త

## కరాటే పోటీల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

-వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

-అభినందించిన ఎంఇఓ, ప్రిన్సిపల్

ముత్తారం, ప్రభాతవార్త:



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 4న పరకాలలో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో దరియాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. కటా విభాగంలో 25 బంగారు పతకాలు, 5 వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు, కుమితే విభాగంలో 4 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన విద్యార్థులను, ట్రైనర్ జడిగాల శివానిని ముత్తారం ఎంఇఓ హరిప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కేసరి, కరాటే మాస్టర్ కావేటి సమ్మయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు బిఆర్ఎస్ మండల స్థాయి సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:



నేడు బిఆర్ఎస్ ముత్తారం మండల స్థాయి సమావేశం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంథని ఇన్‌ఛార్జి పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. సర్పంచ్, వార్డు మెంబర్లుగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు, ఓడిపోయిన అభ్యర్థులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయిలో మొదటి, రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ చదరంగంలో ముత్తారం వాసి విశేష ప్రతిభ

ముత్తారం, ప్రభాతవార్త:

రామగుండం ఎంజెపి కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముత్తారంకు చెందిన విద్యార్థి అనుము నవనీత్ చదరంగంలో విశేష ప్రతిభ కనబరిచాడు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకును సాధించాడు. చిన్న వయసులోనే చదరంగంపై ఆసక్తి పెంచుకొని శిక్షణ పొంది జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన రామగుండం కళాశాలకు, ముత్తారం మండలానికి పేరు తెచ్చిన నవనీత్‌ను రామగుండం ఎంజెపి ప్రిన్సిపల్ శిరీష, కోచ్ రాంప్రసాద్‌తోపాటు పలువురు అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో సైతం మంచి ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ధర్మపురి వార్త

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా పరిశీలకులు వెంకటస్వామి అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య, ధర్మపురి



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, నిశాంత్ రెడ్డి, సొల్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలి

## -సర్పంచ్,ఉపసర్పంచ్ నీరజ,బుచ్చిరెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ప్రతిమ ఆసుపత్రి లో గ్రామీణ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలలో అందించే సేవలను వినియోగించుకోవాలని గొల్లపల్లి సర్పంచ్,ఉపసర్పంచ్ లు నల్ల నీరజసతీష్ రెడ్డి, గురిజెల బుచ్చిరెడ్డి లు అన్నారు. గ్రామ ప్రజల అనారోగ్య చికిత్సల కోసం గొల్లపల్లి గ్రామ ప్రజలకు ప్రతి సోమవారం ఆరోగ్య రథం (బస్సు) ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లు విన్నవించారు. యాజమాన్యం స్పందించి మండల కేంద్రానికి ప్రతి సోమవారం ఆరోగ్య రథం(బస్సు) ఏర్పాటు చేశారు.సోమవారం ఉప సర్పంచ్ గురజల బుచ్చిరెడ్డి జెండా ఊపి ఆరోగ్య రథాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిమ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలన్నారు.ప్రతి సోమవారం ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ వద్దకు రావాలన్నారు పరీక్షలు నిర్వహించి చికిత్స అనంతరం తిరిగి గ్రామానికి తీసుకువస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు సంగెం కళ్యాణ్, ఎరవేని రాహుల్,ప్రతిమ ఆసుపత్రి సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు.

# శేఖల్ల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

## –పోషక ఆహారంపై తల్లిదండ్రులకు అవగాహన

## –బాలామృతం కోడిగుడ్ల పంపిణీ

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలోని శేకల్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా అన్న ప్రాసన చేసి బాలా మృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు . పిల్లలకు పోషణ, పిల్లలలో పెరుగుదల చిన్న వయసు లోనే ముఖ్యమని తల్లులు తగిన చూసనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ , ఉప సర్పంచ్ ,నార్ల బుచ్చయ్య , వార్డు మెంబర్లు ,తల్లులు, ఆశ వర్కర్లు, ఆ అంగన్వాడీ టీచర్లు ,పల్లె దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని సందర్శించిన డిఇవో

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సోమవారం డీఈఓ కే రాము సందర్శించారు.సోమవారం జిల్లా కేంద్రం లోని ప్రజావాణిలో ఓ విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజీబీవీని సందర్శించి విద్యార్థిని నీ వివరాలు అడిగితెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థినులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మెనూ ప్రకారం భోజన వసతులు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక అందజేయాలని ఎం ఇ వో కు సూచించారు. ఎం ఇ వో చెరుకు రాజన్న ఉన్నారు.

# ఈ నెల 8 నుంచి 12 వరకు త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

## - ఆరాధన ఉత్సవాలకు ముస్తాబవుతున్న భీమన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధమైన భీమేశ్వర స్వామి ఆలయంలో సంవత్సరానికి ఒకసారి జరిగే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు భీమన్న ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. సంవత్సరానికి ఒకసారి త్యాగరాజ స్వామిని స్మరించుకుంటూ జరిగే ఆరాధన ఉత్సవాలకు నివాళులర్పించడానికి సంగీత విద్వాంసులు వస్తారు. ఈ సంవత్సరం భీమేశ్వర స్వామి ఆలయంలో త్యాగరాజను స్మరించుకునే భాగ్యాన్ని అధికారులు, భక్తులకు కల్పిస్తున్నారు. 73వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల వార్షికోత్సవ నేపథ్యంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌కు ఈ ఈవో రమాదేవి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# ఓటర్ జాబితాలో తప్పిదాలపై నాయకుల అభ్యంతరాలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితాలో తప్పులు ఉన్నాయని, ఓటర్ జాబితాను సవరించాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకు వచ్చారు.ఓటర్ లిస్ట్ లో ఉన్న అభ్యంతరాలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కొన్ని వార్డులలో కొంతమంది ఓటర్ల పేరు రెండుసార్లు నమోదు అయిందని, మరి కొన్నిచోట్ల ఒక వార్డు పరిధిలోని ఓటర్లను మరో వార్డులో నమోదు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే కొంతమంది ఓటర్ల పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించారని ఫిర్యాదు చేశారు..ఓటర్ జాబితాలోని తప్పిదాలను సవరించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో కమిషనర్ శ్రీనివాస్ స్పందిస్తూ, ఇట్టి విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు.

# అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన

గొల్లపల్లి , ప్రభాతవార్త:



మండలంలోని రాఘవపట్నం 2, శ్రీరాములపల్లి,లోత్తునూర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు స్థానిక సర్పంచులచే అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు బలవర్ధకమైన ఆహారం తో పాటు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచులు సూచించారు. అనంతరం గుడ్లు, బాలామృతం పంపిణీ అందచేశారు.ఈ కార్యక్రమంలో రాఘవపట్నం,శ్రీరాములపల్లి, లోత్తునూరు సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్,సల్లూరి శోభన్ గౌడ్,ఆకుల సుమన్ గౌడ్, ఉపసర్పంచులు శిరవేణి రవి, గడ్డం కవిత రాజేందర్ రెడ్డి, ఓరగంటి మల్లేష్, వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు ఎస్ రమాదేవి,వి రమాదేవి,శ్రీరాములపల్లి పంచాయతీ కార్యదర్శి రాజా కిషన్ పాల్గొన్నారు.

# బాధినేని రాజేందర్‌ను పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు బాధినేని రాజేందర్ తండ్రి ఈ మధ్య కాలంలో మరణించారు .గోపులాపూర్ లోని సోమవారం రోజున నివాసానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ చేరుకొని బాధినేని రాజేందర్‌ను పరామర్శించారు అనంతరం బాధినేని రాజేందర్ తండ్రి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జాబితాపూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా రమేష్ ఎన్నిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ విఘ్నేశ్వర మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు.గ్రామ సంఘ సభ్యులందరి సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సంక్షేమానికి కట్టుబడి ఉండేలా నూతన సభ్యులను ఎంపిక చేశారు అధ్యక్షునిగా చిత్తారి రమేష్ ఉపాధ్యక్షులు జంగిలి జలంధర్ కార్యదర్శి పెంట వెంకన్న క్యాషియర్ పెంట లక్ష్మణ్ సహాయ కార్యదర్శి పొన్నెట్టి చిన్న రాజన్న సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చిత్తారి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి సభ్యుల ఐక్యతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం పెద్దలు,యువకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇసుక లోడింగ్ లో తేడాలు వస్తే సహించేది లేదు

- అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు..
- క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- టీజీఎండిసి సిబ్బందికి సూచన.
- పచ్చునూర్, మామిడాల పల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల తనిఖీ..



మానకొండూర్, ప్రభాతవార్త:

టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, తేడాలు వస్తే సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షి ంచేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్. లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిరక్ష ్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్, సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ కుమార్, టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ మానకొండూరు సిఐ సంజీవ్ , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికులు

- భూగర్భ గనిలోకి దిగిన ఎంపీ వంశీకృష్ణ
- కార్మికుల గుండెల్లో నమ్మకం

గోదావరిఖని, ప్రభాతవార్త:





దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే అసలైన బలమే బొగ్గు గని కార్మికుల శ్రమ అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. చీకటి గర్భంలో కష్టపడి పనిచేసే వారి చేతుల మీదుగానే దేశానికి వెలుగులు వెలుగుతున్నాయని ఆయన అన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, అవసరమైతే పార్లమెంటు వేదికగా గళం విప్పుతామని భరోసా ఇచ్చారు.సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి జీడికె-11 భూగర్భ గనిలోకి స్వయంగా దిగిన ఎంపీ, అక్కడి పని పరిస్థితులను కళ్లారా పరిశీలించారు. 3వ సీమ్, 46వ లెవల్లో కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను దగ్గరుండి వీక్షించారు. గని ఉపరితలం నుంచి మ్యాన్ రైడింగ్ వెహికిల్ ద్వారా మూడు కిలోమీటర్లు, అనంతరం నడుచుకుంటూ మరో మూడు కిలోమీటర్లు ప్రయాణిస్తూ కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.

## కార్మికులతో ముఖాముఖి

సమస్యలపై సూటి చర్చనిలోకి దిగే ముందు కార్మికులను కలిసిన ఎంపీ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మహిళా కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భద్రతా చర్యలు, సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో అమలు చేస్తున్న విధానాలు, ఆరోగ్య భద్రత, పని వాతావరణం వంటి అంశాలపై గని అధికారులతో లోతైన చర్చ జరిపారు.

## పన్ను మినహాయింపు నుంచి మెడికల్ బోర్డు వరకు

ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ కీలక హామీలు ఇచ్చారు.కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల సమస్య పరిష్కారం, మెడికల్ బోర్డు ఏర్పాటు వంటి డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని తెలిపారు.కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని స్పష్టం చేశారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లో సింగరేణి కార్మికుల సమస్యలను లేవనెత్తుతానని ప్రకటించారు.మేనేజ్‌మెంట్‌పై ప్రశంసలుదేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం మేనేజ్‌మెంట్ అనుసరిస్తున్న విధానాలు ప్రశంసనీయం అని ఎంపీ అన్నారు. భద్రత, ఉత్పాదకత రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న తీరును అభినందించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం డి.లలిత్ కుమార్, మైన్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి, ఐఎన్టీయూసీ పిట్ సెక్రెటరీ నాయిని శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.అంతకుముందు ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, ఇతర అధికారులు ఎంపీకి మొక్క అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కొండగట్టులో లిఫ్ట్ ఇరిగేషన్...
## మౌలిక వసతులపై అసెంబ్లీ దృష్టికి

- రాష్ట్రంలోనే అత్యంత పవర్ ఫుల్ దివ్య క్షేత్రం కొండగట్టు
- భక్తులకు మరిన్ని మెరుగైన వసతులు మెరుగుపరచాలి
- అసెంబ్లీలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల /ప్రభాతవార్త:





రాష్ట్రంలోనూ ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల మండలం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మధ్యలోనే నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన చేపట్టి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన అభివృద్ధి పనులను చేపట్టాలని సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సభ దృష్టికి తీసుకువచ్చారు, శబరి అయ్యప్ప దీక్షలు స్థాయిలో కొండగట్టు అంజన్న స్వామి దీక్షలు విరమించుకోవడానికి కొండగట్టుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, అటువంటి పుణ్యక్షేత్రం చొప్పదండి నియోజకవర్గం లో ఉన్నందున, ఇక్కడ భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలతో పాటు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం అసెంబ్లీలో ప్రస్తావన తీసుకోవచ్చారు.

# మహిళలతో కలిసి వరినాట్లు వేసిన ఎంపీ

- మండలంలో ఎంపీ ఆకస్మిక పర్యటన





కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఆకస్మికంగా పర్యటన చేశారు ఈ సందర్భంగా గంగారం గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం వరి నాట్లు వేసే మహి ళలతో కలిసి పొలంలో వరి నాట్లు వేశారు. రైతుల కష్టసుఖాలను ప్రత్యక్షంగా అనుభవిస్తూ వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎంపీ చర్యలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వరినాట్ల అనంతరం అక్కడే పనిచేస్తున్న మహిళా కార్మికులతో కలిసి ఎంపీ మధ్యాహ్న భోజనం చేశారు. నేలపైనే కూర్చొని సాధారణ భోజనం చేస్తూ రైతు కుటుంబాల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళా రైతులతో మమేకమై సాగునీటి సదుపాయాలు, పంట పెట్టుబడులు, కూలీల కొరత, ఉపాధి సమస్యలపై చర్చించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడమే నిజమైన ప్రజాప్రతినిధి ధర్మం. పొలంలో చెమట చిందిస్తేనే రైతు జీవితం అర్థమవుతుంది అని ఎంపీ అన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయం అభివృద్ధి చెందేలా అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బాల కార్మికుల నిర్మూలనకు సమిష్టిగా పనిచేయాలి

## అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షి ంచాలని అడిషినల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు అందరూ విజయవంతం చేయాలన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమిష్టిగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. బడీడు పిల్లలు అందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన ప్రత్యేకంగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి సుగుణ, టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, లేబర్ కమిషనర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, క్వాలిటీ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సీడీపీవోలు, పోలీస్, లేబర్, బాలల రక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రిపబ్లిక్ డే పరేడ్ లో ఉప్పుల శివ ఢిల్లీకి ఎంపిక

కమలాపూర్, (ప్రభాత వార్త):

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం యువకుడు ఉప్పుల శివ 2026 జనవరి 26 రోజున ఢిల్లీలో రాష్ట్రపతి ఎదుట జరగబోయే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు ఎంపికయ్యాడు. శివ ప్రస్తుతం హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.



గత నాలుగు సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్‌లో సేవలు అందిస్తున్న శివ తనదైన శైలిలో సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్‌లో పాల్గొని ఢిల్లీ నుండి వచ్చిన అధికారుల మెప్పు పొందాడు. డిసెంబర్ 16న వచ్చిన రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ రిజల్ట్‌లో కాకతీయ యూనివర్సిటీ నుండి ఉప్పుల శివ ఒక్కడే ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్టర్, అలాగే ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీతారాములు, మర్రిపల్లిగూడెం గ్రామ సర్పంచ్, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్యాంప్ జనవరి 1 నుండి 31 తేదీ వరకు న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్నది.

# జాతీయ స్థాయి కోకో పోటీలకు కరీంనగర్ పోలీస్ కానిస్టేబుల్ ఎం. వెంకటేష్ ఎంపిక

కరీంనగర్ క్రైమ్, (ప్రభాతవార్త) :



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు మరో గౌరవం దక్కింది. కమిషనరేట్ లో సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేష్ ప్రతిష్టాత్మకమైన సీనియర్ జాతీయ స్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు వరంగల్ వేదికగా జరగనున్న ఈ పోటీల్లో ఆయన ఖిఆల్ ఇండియా పోలీస్ టీమ్‌ఖి తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి పురుషుల విభాగంలో ఇద్దరు, మహిళల విభాగంలో ఇద్దరు క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికవ్వగా.. పురుషుల విభాగంలో వెంకటేష్ నిలవడం విశేషం.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉంటూనే క్రీడల పట్ల మక్కువ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించి కమిషనరేట్‌కు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ ఎంపిక పట్ల తోటి పోలీస్ సిబ్బంది , క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

# పేకాట శిబిరం పై పోలీసుల దాడి... ఆరుగురు అరెస్టు

## -- సిఐ హరికృష్ణ

కమలాపూర్, (ప్రభాత వార్త):

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను సోమవారం కమలాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



సోమవారం సాయంత్రం 4 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు ఉప్పల్ గ్రామంలో పేకాట శిబిరం పై దాడి చేసి 6 వ్యక్తులను అదుపులోకి తీసుకొని 9,500 రూపాయలు, 4 మొబైల్స్, 3 బైక్స్ సీజ్ చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ కేసులో తదుపరి చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ప్రజలు పేకాట వంటి నిషేధిత కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హరికృష్ణ సూచించారు.

# వికలాంగుడికి వీల్ చైర్ అందజేసిన వార్డు మెంబర్ ..

మానకొండూర్, (ప్రభాతవార్త):

మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలోని ఎండి ఉమర్ అనే వికలాంగుడికి పదోవ వార్డు మెంబర్ కందే మమతసంపత్ ఆధ్వర్యంలో సోమవారం వీల్ చైర్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కనకం సుజాత , ఉప సర్పంచ్ గొండ శ్రీనివాస్ చేతుల మీదు వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 10వ వార్డు మెంబర్ గా కందే మమతసంపత్ ఎన్నికల్లో గెలుపొందితే ఎండి ఉమర్ వికలాంగుడికి వీల్ చైర్ అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తప్పక తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని సర్పంచ్ సుజాత సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద రమేష్, పాండ్రాల ఐలయ్య, మడ్డి రమేష్, మేదర్ సది, మడ్డి స్రవంతి, కందే స్వరూప, కనకం కొమురయ్య, మడ్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, కారోబార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీపీ

కరీంనగర్ క్రైమ్, (ప్రభాతవార్త):

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీపీ గౌష్ ఆలం సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ తీసుకుంటున్న చొరవను అభినందించారు. నూతన సంవత్సరంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షి ంచారు. శాంతిభద్రతల పరిరక్షణలో సిబ్బంది కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సురేందర్ , శ్రీనివాస్ , ఇతర అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ విండో చైర్మన్ మ్యాక సమ్మయ్య గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.



తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం హిమ్మత్ నగర్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణంగా తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, (ప్రభాతవార్త):

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 299 దరఖాస్తులు వచ్చాయి.అందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు



68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కి పాటుపడుతుందని మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. అన్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం సర్పంచ్ బంగారి రమేష్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టగా కార్యక్రమంలోఆయనతోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజునవెన సదయ్య లు హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసినఘనతకాంగ్రెస్ప్రభుత్వానికిదక్కుతుందన్నారు. మహిళల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ,మహిళసంఘాలరుణాలు, సిరిసిల్ల నేతఅన్నలచే నేయించిన నాణ్యమైన ఇందిరమ్మ చీరలు మహిళలకు కానుకగా అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఇండ్లలో తినే సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రజలంతా తిలాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మహిళల పక్షానప్రత్యేకకృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు ఉప సర్పంచ్ గోలి సుధాకర్ ఏపీఎం లవ కుమార్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు రవి, రామచంద్రం వార్డు సభ్యులు మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

**సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు**

**రామగిరి, ప్రభాతవార్త:**



గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తన సాయశక్తుల కృషి చేస్తానని సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో మొదటి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్యంగా పారిశుద్ధం, త్రాగునీరు, ఇతర సమస్య లేకుండా చూస్తామని తీర్మానించారు. గ్రామంలో మెరుగైన క్లెటింగ్ ఏర్పాటు చేయాలని, మురికి కాలువలో డిసిల్టింగ్ తీయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ రేఖ సర్పంచ్, ఉప సర్పంచ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవలిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మ గట్టయ్య, ఖండె సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 7న ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100శాతం జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100శాతం జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్ఎస్‌సి రెడిరగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫ్కేట్, 100శాతం జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని, ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎటిసి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా ఉపాధి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఎటిసి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా యువతకు తప్పనిసరిగా ఉపాధి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎటిసి సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎటిసి, ఐటిఐ సెంటర్ ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు, కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ప్రారంభించిన ఎటిసి సెంటర్ లో సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న దాదాపు 70 మంది ఉద్యోగులకు ఉపాధి లభించడం జరిగిందని అన్నారు. టాటా సంస్థ సౌజన్యంతో షార్ట్ టర్మ్ కోర్సుల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఎటిసి కోర్సులు పొందేందుకు అర్హులని, ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చుయల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్సుడ్ సిఎన్‌సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెన్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు శ్రీనివాసు, మల్లికార్జున్, సూపరింటెండెంట్ కృష్ణ వేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా జూపిటర్ పాఠశాలలో పెద్దపల్లి అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని,వాహనాలు నడిపితే పిల్లలు,తల్లిదండ్రులు కచ్చితంగా హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని,రోడ్డుపై నడిచె సమయంలో కుడివైపు నడవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు, స్కూల్ బస్సు డ్రైవర్లతో రోడ్డు భద్రత వారోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే కుమారస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద ప్రభుత్వ భూమిని రక్షించాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద గత కొన్ని రోజులుగా వివాదాస్పదంగా ఉన్న సర్వేనెంబర్ 138/ఆ లో గల 13 ఎకరాల 19 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని అట్టి ప్రభుత్వ వివాదాస్పద భూమి కబ్జా గురించి తగు చర్యలు తీసుకోవాలని గత నెల రోజుల క్రితం పిల్లి బాలకృష్ణ అనే సమాచార హక్కు చట్టం కార్యకర్త ఫిర్యాదు చేయగా దానిపై కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేయాలని కమిటీ వేసి నెలరోజులు అయినా ఎలాంటి నివేదిక సమర్పించకపోవడం శోచనీయమంటూ కమిటీ నిరక్ష్య పూరితమైన అధికార దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు.

## ఎన్‌టీపీసీ రామగుండంలో ఫిట్‌నెస్ పరుగు

**ఆరోగ్యంపై అవగాహనకు ఆపరేషన్ విభాగం చొరవ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





ఎన్‌టీపీసీ రామగుండం విద్యుత్ కేంద్రంలోని ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన పెంచే ఉద్దేశంతో ఆదివారం ఫిట్‌నెస్ పరుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫిట్ ఇంజినీర్లు, సురక్షిత కార్యకలాపాలు, బలమైన కుటుంబాలు అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, టౌన్‌షిప్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రామగుండం విద్యుత్ కేంద్రం పీటీఎస్‌లోని స్పందన క్లబ్ ప్రాంగణం నుంచి ఐదు కిలోమీటర్ల ఫిట్‌నెస్ పరుగును రామగుండం మరియు తెలంగాణ ప్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీకే సమంత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత పాల్గొన్నారు. పొగమంచు వాతావరణం ఉన్నప్పటికీ మూడు వందల మందికి పైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యంపై తమ నిబద్ధతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు రామగుండం ప్రాంతాల కార్యకలాపాల విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, కేంద్ర వైద్యాధికారి, సీనియర్ అధికారులు, డీఎంఎస్ సభ్యులు, కార్మిక సంఘాలు, కార్యనిర్వాహక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీకే సమంత, ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యకర జీవన విధానం ఉద్యోగుల వ్యక్తిగత జీవితంతో పాటు విద్యుత్ కేంద్ర కార్యకలాపాల భద్రతకు, సమర్థతకు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఆపరేషన్ విభాగాధిపతి ఎంకే ఝా మాట్లాడుతూ, ఆరోగ్యం ప్రతి ఉద్యోగికి అత్యంత విలువైన సంపద అని అన్నారు. ఈ ఫిట్‌నెస్ పరుగు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ వనరుల విభాగం, వైద్య సేవల బృందం, స్పందన క్లబ్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసలతో కార్యక్రమం ముగిసింది. ఆరోగ్యమే నిజమైన సంపదని చాటిచెప్పిన ఈ ఫిట్‌నెస్ పరుగు, ఎన్‌టీపీసీ రామగుండం విద్యుత్ కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర దుకాణాలకు వేలంపాట

సుల్తానాబాద్, ప్రభాతవార్త



నారాయణపూర్ ,కొదురుపాక సమ్మక్క సారలమ్మ జాతర పలు దుకాణాలకు వేలంపాట నిర్వహించారు. కొబ్బరికాయలు, బెల్లం, తలనీలాలు, లడ్డు ప్రసాదం, శీతల పానీయాల దుకాణాలకు సోమవారం నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నారాయణపూర్ సర్పంచ్ గుడుగుల సతీష్, కొదురుపాక సర్పంచ్ ఉత్తమ కుమారి, సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలందరూ సంతోషంగా తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఎరవెల్లి రామారావు, కోదాటి తిరుపతిరావు, మాజీ ఎంపీటీసీ మండల రమేష్, ఈవో సదయ్య, కార్యదర్శి మంగ, రాజశేఖర్, మాజీ సర్పంచ్ సాగర్ రావు, వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యని తిరుపతికి దక్కిన విశేష గౌరవం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండల కేంద్రానికి చెందిన అభ్యుదయ కవి బియ్యని తిరుపతికి ఆంధ్ర మేవ జయతే మెడల్‌తో విశేష గౌరవం దక్కింది. గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్ర మేవ జయతే సంస్థ నిర్వహించిన మూడో ప్రపంచ తెలుగు మహాసభలు 2026 ఆదివారం ఘనంగా జరిగాయి. గుంటూరు ఏటుకూరి హైవేపై ఉన్న శ్రీ సత్యసాయి స్పిరిచువల్ ప్రాంగణంలో నందమూరి తారక రామారావు ప్రధాన వేదికగా ఈ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న బియ్యని తిరుపతి తన కవిత్వంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తెలుగు భాష, సాహిత్య రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు శాలువా కప్పి, ఆంధ్ర మేవ జయతి మెడల్‌ను మెడలో వేసి ఘనంగా సన్మానించారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ కవులు, కవయిత్రులు పాల్గొని తెలుగు భాషా సాహిత్యంపై తమ అభిప్రాయాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా బియ్యని తిరుపతిని పలువురు అభినందించారు.

## అన్నయ్య గౌడ్ ను పరామర్శించిన ఎంపీ గడ్డం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ , కాంగ్రెస్ సీనియర్ నేత అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి రాయలింగు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు వంశీకృష్ణ సోమవారం అంతటి అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాయలింగౌడ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అన్నయ్య గౌడ్ కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, ఉనుకొండ శ్రీధర్ పటేల్ , మాజీ మార్కెట్ చైర్మన్ గజ బీన్ కార్ జగన్, శ్రీగిరి శ్రీనివాస్, న్యాతరి శ్రీనివాస్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, దుగ్యాల సంతోష్, న్యాతరి దేవేందర్, సజ్జద్ , అంతటి లక్ష్మణ్ , అంతటి అభి, తదితరులున్నారు.

## రైతులు సర్వేకు సహకరించాలి

రామగిరి తహశీల్దార్ సుమన్

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టనున్న సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ సుమన్ సోమవారం ఒక ప్రకటన కోరారు. మేడిపల్లి శివారులోని 220 ఎకరాలు భూమిని ఇండస్ట్రియల్ పార్కు కోసం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని, ఇందులో ఉన్న బావి, బోర్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంగళవారం సర్వే చేయనున్నారని, రైతులు ఈ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు.

## రత్నాపూర్ పంచాయతీ పాలక వర్గానికి సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం బుర్రి శ్యామ్ ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్‌లను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మ గట్టయ్య, ఖండే సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్‌లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మధ్యాహ్నం వంట భోజన నిర్వాహకులు, ప్రైవేట్ ఉద్యోగులు కూడా సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావును సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానన్నారు.

## సింగరేణి నర్సరీలో ఏఐటీయూసీ నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త;



సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని జీడీకే-1 ఇంక్లైన్ సమీపంలో ఉన్న నర్సరీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ-1 అధ్యక్షుడు ఎం.ఎ. గౌస్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా నర్సరీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సరీలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా టిఎస్జేయూ సభ్యత్వ కార్డు అందుకున్న జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జగిత్యాల జిల్లా నూతన కమిటీ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా టిఎస్జేయూ జిల్లా నూతన సభ్యత్వ కార్డులను కలెక్టర్ ఆవిష్కరించి టిఎస్జేయూ జిల్లా అధ్యక్షుడు డా. పేట భాస్కర్ జిల్లా కమిటీ నాయకులకు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి, జిల్లా సహ కార్యదర్శి బోమ్మేన శ్రీహరి, జిల్లా నాయకులు మాడపతి పవన్, జుంజూరి గంగాధర్, ఎవుసం గంగాధర్, సిటి సంతోష్ రావు, పుదూరి శోభన్, గాజుల శ్రీనివాస్ గౌడ్, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ దిశానిర్దేశ కార్యక్రమం

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన

గోదావరిఖని, ప్రభాత వార్త:

ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగార్థులైన విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా సమాచార సాంకేతిక కేంద్ర ప్రాంతీయ సమన్వయకర్త గంగాప్రసాద్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. నైపుణ్యాలే ఉద్యోగాలకు మార్గంకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓఝా మాట్లాడుతూ, విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి సంస్థలో సభ్యత్వం పొందుతూ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటే బహుళజాతి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ కల్పనలో కళాశాల మొదటి పది స్థానాల్లో నిలవడం గోదావరిఖని ప్రజలకు గర్వకారణమన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా జూపిటర్ పాఠశాలలో పెద్దపల్లి అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని, వాహనాలు నడిపితే పిల్లలు, తల్లిదండ్రులు కచ్చితంగా హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని, రోడ్డుపై నడిచే సమయంలో కుడివైపు నడవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ బస్సు డ్రైవర్లతో రోడ్డు భద్రత వారోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే కుమారస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీభద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెల ఈవీఎం గోదాము తనిఖీ లో భాగంగా సోమవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల గోదాములోని ఈవీఎంలను భద్రపరిచిన యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు మరియు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షి ంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత , జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏ.వో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు

# ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పూజలు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి కుటుంబ సమేతాన దర్శనం చేసుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జ జగిత్యాల పట్టణంలోని జాంబిగద్దె సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయంలో కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికారు. కుటుంబ సమేతాన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు...అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.

# ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు

జిల్లా నలుమూల నుండి వేలాదిగా తరలివచ్చిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు..

కార్యకర్తలు..అభిమానులు..పుష్ప గుచ్చాలు..అందజేసి..శుభాకాంక్షలు..

ఇందిరా భవన్లో పండుగ వాతావరణం..

రక్షదానం చేసిన అభిమానులు..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జీవన్ రెడ్డి జిందాబాద్.. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ నినాదాలతో.. జీవన్ రెడ్డి డీజే పాటలతో అట్టహాసంగా జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం నుండే మాజీ మంత్రివర్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు బారులు తీరారు... జిల్లా నలుమూలల నుండి పార్టీలకు అతీతంగా తండోప తండాలుగాతరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,జీవన్ రెడ్డీ అభిమానులతో ఇందిరా భవన్ క్కిరిసిపోయింది. జీవన్ రెడ్డిని కలిసి పూలబొకెలు అందించి.. శుభాకాంక్షలు తెలిపి అభిమానం చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రేన్ సాయంతో జీవన్ రెడ్డి కి భారీ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. జీవన్ రెడ్డి పై పూల వర్షం కురిపించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి పై రూపొందించిన పాటను జీవన్రెడ్డి ఆవిష్కరించారు. జీవన్ రెడ్డి జిందాబాద్..లాంగ్ లైవ్ జీవన్ రెడ్డి అంటూ అభిమానుల నినాదాలు..చప్పట్లు..కేరింతల మధ్య జీవన్ రెడ్డి భారీ కేక్ కట్ చేశారు.

# ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని కొలనూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన



పాలకవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పెద్దమ్మ ఆలయంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల దేవయ్య, గౌరవ అధ్యక్షునిగా యాట ముత్తయ్య,కోశాధికారి గా మంత్రి మహేష్, ఉపాధ్యక్షులుగా దుద్దేటి రాములు, కార్యదర్శిగా మామిండ్ల రాజు లు ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని, తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం ఎన్నికకు ముందు కొలనూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ను ముదిరాజ్ సంఘం ఘనంగా సన్మానించింది.

# బండపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులుగా లచ్చిరెడ్డి

**చందుర్తి ప్రభాతవార్త**





చందుర్తి మండలం బండపల్లి రెడ్డిజన సంఘం అధ్యక్షునిగా ఏనుగు లచ్చిరెడ్డిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గడ్డం ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణరెడ్డి, కార్యదర్శిగా గడ్డం నడిపి లక్ష్మారెడ్డి,కోశాధికారిగా అటుకుల మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుబుట్టరెడ్డి దశరథరెడ్డి, గడ్డం నర్సింహారెడ్డి, అటుకుల మహిపాల్ రెడ్డి,గడ్డం సందీప్ రెడ్డి, గడ్డం మల్లారెడ్డి, అన్నాడి ఆదిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని సంఘ సభ్యులు తెలిపారు.

# పాలకవర్గానికి ఘనంగా సన్మానం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని ధర్మారం గ్రామ నూతన పాలకవర్గ సభ్యులను సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక బోధి యూత్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను సాల్వాలుపాలకవర్గ సభ్యులను పూల దండలు వేసి, శాలువా లు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ఆ అభివృద్ధి లో బోధి యూత్ సభ్యులు భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఉప సర్పంచ్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీకాంత్, వార్డు సభ్యులు నక్క పర్శ రాములు,జప లక్ష్మి,పొన్నం తిరుపతి,ఎదురుగట్ల నాగేష్ ,దువ్వల అజయ్ బోధి యూత్ ప్రెసిడెంట్ దుండ్రపెల్లి అరుణ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

బీజేపీ మండల ఆధ్యక్షుడు మిర్యల్ కార్ బాలాజీ

నిజామాబాద్ పదో తరగతి విద్యార్థులకు 26 సైకిళ్లు పంపిణీ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సహకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయంతో సైకిళ్ల పంపిణీ చేశామని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మోదీ కానుక ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు సైకిల్లు ఎంతగానో ఉపయోగపడ తయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు 26 సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపస ర్పంచ్ లంబ రాజు యాదవ్. వార్డ్ మెంబర్ సభ్యులు పాఠశాల ఉపాధ్యా యులు, బీజేపీ జిల్లా, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహితాపూర్ బస్సు కొరకు వినతి పత్రం అందించిన వార్డు సభ్యులు ..

**రాయికల్ ప్రభాతవార్త:**
కోరుట్ల రాయికల్ బస్సు ను మహితాపూర్ గ్రామంలో నుండి నడపాలని కలెక్టర్ గారికి ఇ రోజు సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించినారు. కోరుట్ల డిపో బస్సులు కోరుట్ల రాయికల్ పోవు బస్సులు ప్రతి బస్సు మహితాపూర్ గ్రామంలోని గుండం మీదిగా అంబేద్కర్ నుండి మెయిన్ రోడ్డు నుండి రాయికల్ కొరకు వెళ్ళవచ్చని తెలిపారు. మహితాపూర్ గ్రామ ప్రజలు నిత్యం రాయికల్ పైడిమడుగు, కోరుట్ల,మరియు, మెట్పల్లి, నిజామాబాదు వరకు వరకు వెళ్లి వస్తు ఉంటారు అందరూ ప్రయాణికులు కొంత మంది రాత్రి అవుతున్ననందున రాత్రి వేళలో బస్సు స్టేజి వద్దనే దింపడాలో అక్కడి నుండి చీకటిలో గ్రామంలో రావడానికి కొరకు అర కోలో మీటర్ నడిచి రావాలంటే ప్రయాణికులు భయఆందోళనకు గురి అవుతున్నారు.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ దిశానిర్దేశ కార్యక్రమం

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన

**గోదావరిఖని, ప్రభాత వార్త:**
ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగార్థులైన విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా సమాచార సాంకేతిక కేంద్ర ప్రాంతీయ సమన్వయకర్త గంగాప్రసాద్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. నైపుణ్యాలే ఉద్యోగాలకు మార్గంకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓఝా మాట్లాడుతూ, విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి సంస్థలో సభ్యత్వం పొందుతూ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటే బహుళజాతి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ కల్పనలో కళాశాల మొదటి పది స్థానాల్లో నిలవడం గోదావరిఖని ప్రజలకు గర్వకారణమన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**జూలపల్లి,ప్రభాతవార్త:**




జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా జూపిటర్ పాఠశాలలో పెద్దపల్లి అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని,వాహనాలు నడిపితే పిల్లలు,తల్లిదండ్రులు కచ్చితంగా హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని,రోడ్డుపై నడిచే సమయంలో కుడివైపు నడవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్కూల్ బస్సు డ్రైవర్లతో రోడ్డు భద్రత వారోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే కుమారస్వామి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలి

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

బీజేపీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంఛార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలని బీజేపీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంఛార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్లో బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్ అధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్ఛార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీల నాయకులతో సన్నాహక సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని, సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ అభ్యర్థుల విజయానికి గెలుపుకోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం, సీనియర్ నాయకులు ఠాగూర్ రామ్ సింగ్, తంగెడ రాజేశ్వరరావు, కామణి రాజేంద్రప్రసాద్, రాజం మహంత కృష్ణ, గుడ్ల సతీష్, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి, కొప్పుల మహేష్, పూరెల్ల రాజేశం, గుడిపాటి సంతోష్ రెడ్డి, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, హరీష్, సతీష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, ముంజ రాజేందర్, పిట్టల వినయ్, మోసంపల్లి శ్రీధర్, ఫహీం, వెంకటకృష్ణ, అంజి, మధుకర్, వినోద్, సోడా బాబు నాయకులు, కార్యకర్తలున్నారు.